


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం 26 అక్టోబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08




'మొంథా' ఎఫెక్ట్..

# పొంచి ఉన్న.. మరో.. తుఫాన్

- భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ముందస్తు షెల్టర్లు ఏర్పాటు చేయండి
- ప్రాణ నష్టం జరగకుండా గట్టి చర్యలు తీసుకోండి
- టెలికాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్
- జిల్లా కలెక్టరేట్ తో పాటు..అన్ని రెవిన్యూ డివిజన్ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ల ఏర్పాటు..

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

రాష్ట్రానికి మరో తుపాను ముప్పు పొంచి ఉంది. దూసుకొస్తున్న 'మొంథా' తుపాను.. రాష్ట్రంలో తీరం దాటే అవకాశం ఉంది. దీంతో ఏపీకి వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఈనెల 26, 27, 28, 29 తేదీల్లో తుపాను చాలా ప్రభావం చూపిస్తుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో తీవ్రమైన తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని అమరావతి వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. విశాఖపట్నం-తిరుపతి వరకూ దీని ప్రభావం ఉండనుంది. కడప జిల్లాపై కూడా దీని ఎఫెక్టు ఉంటుందని భావించి జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. జలాశయాలు, నదీ పరివాహ ప్రాంతాలు, చెరువులు, కాలువలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా లో పరిస్థితులపై.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా స్థాయి, మిగతా 2పేజీలో



## ప్రాజెక్టుల్లో జలకళ!

13 ప్రాజెక్టులలో 71.767 టీఎంసీల నీరు నిల్వ

మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని అన్ని ప్రధాన రిజర్వాయర్లు జలకళను సంతరించుకున్నాయి. ఉమ్మడి వైయస్సార్ కడప జిల్లాలోని మొత్తం 13 ప్రాజెక్టుల జలాశయాల్లో నీటి నిలువ సామర్థ్యం 82.255 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా అన్ని రిజర్వాయర్లలో కలిపి ప్రస్తుతం శనివారం నాటికి 71.767 టీఎంసీల వరద నీరు నిల్వ మిగతా 2పేజీలో

పొలతల పుణ్యక్షేత్రాన్ని మాస్టర్ ప్లాన్‌తో

## అభివృద్ధి చేస్తాం

దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

దేవాలయ అభివృద్ధికి రూ.4కోట్ల 90 లక్షల నిధులతో ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు



పెండ్లిమర్రి మేజర్‌న్యూస్: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పొలతలకు శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.నరసింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యులు, కృష్ణ చైతన్య రెడ్డిలు దేవస్థానం పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైననాయకులకు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ..మిగతా 2పేజీలో

పుష్పగిరి అభివృద్ధికి..

## మంత్రి ఆనం హామీ



ఆది శంకరాచార్యులు శ్రీచక్రం ప్రతిష్ఠించిన చారిత్రక పుణ్యక్షేత్రం పుష్పగిరి

రెండవ దక్షిణకాశీగా ప్రసిద్ధి పుష్పగిరి 8లో

ఫుట్ బ్రిడ్జి, మహిళలకు వసతులు, బాత్రూములు, పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక చొరవ

ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి పట్టుదల - ప్రజల్లో విశ్వాసం..

జీవితంపై విరక్తితో పండు టాకుల

## ప్రాణత్యాగం!

బ్రతికిన వృద్ధ భర్త, వృద్ధభార్య కుందూలో గల్లంతు

ప్రాణం కాపాడిన సాహసి పెద్ద మెద్దుల గురప్ప

గాలిస్తున్న ఫైర్ పోలీస్ సిబ్బంది



రాజుపాళెం,మేజర్‌న్యూస్: జీవితంపై విసిగి వేసారిన వృద్ధ దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు అదృష్టవశాత్తు ఈత తెలిసిన వ్యక్తి ఉధృతంగా పారుతున్న కుందూ నదిలోకి దూకి ఇరువురిని కాపాడేందుకు ప్రయత్నించాడు కానీ వృద్ధురాలైన భార్య ప్రవాహంలో కొట్టుకుపోయింది వృద్ధున్ని ఆ సహసవంతుడు కాపాడి ఒడ్డుకు చేర్చగలిగాడు వృద్ధాప్యానికి తోడు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు ఎవరో ఒకరు మృతి చెందిన ఇంకొకరి ..మిగతా 2పేజీలో

భూ ఆక్రమణలు 8లో

## వెలుగులోకి తెప్పిస్తాం

ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్



## బాధితులకు సరైన న్యాయం అందాలి!

పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమీక్షా సమావేశంలో ఎస్పీ నచికేత్ విశ్వనాథ్



కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : కడప జిల్లాలో నమోదు అయ్యే ముఖ్యమైన కేసులలో ముద్దాయిలను రిమాండ్ చేసే విషయం లోను, రిమాండ్ ఖైదీలను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కోర్టులో హాజరు పరిచే విషయమై, అదే విధంగా కేసు విచారణ సందర్భంగా ఎదురయ్యే న్యాయ పరమైన సమస్యల ..మిగతా 2పేజీలో

# రిజర్వాయర్లలో జలకళ!

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. జిల్లాలోని ప్రధాన జలాశయం గండికోట రిజర్వాయర్ లో 26.8 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యం కాగా.. ప్రస్తుత నీటి నిల్వ 26.2 టీఎంసీలు ఉంది. బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యం 17.7 టీఎంసీలు కాగా ప్రస్తుతం 15.2 టిఎంసిల నిల్వ ఉంది. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్) నీటి నిల్వ సామర్థ్యం 10.2 టీఎంసీలు కాగా ప్రస్తుతం 9.0 టీఎంసీల నీరు ఉంది. మైలవరం రిజర్వాయర్లో 6.5 టిఎంసిల నీటి సామర్థ్యం నిలువ సామర్థ్యం కాగా ప్రస్తుతం 5.5 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. పైడిపాలెం రిజర్వాయర్ నీటి సామర్థ్యం 6 టీఎంసీలు కాగా ప్రస్తుతం 5.1 టిఎంసిలు నిల్వ ఉంది. కాగా, జిల్లాలో ప్రస్తుతం ఉన్న ఈ నీటి నిల్వలు... ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నందున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు భవిష్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆయా జలాశయాల పరిధిలోని చెరువులను నింపే పనిలో ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధికారులు నిమగ్నమయ్యారు. అన్ని రిజర్వాయర్లలో నీటిమట్టం దాదాపు 80 పూర్తిగా వున్నా.. అధికంగా వరద నీరు వచ్చి చేరినా.. దిగువ ప్రాంతాలకు నదులు, కాల్వల ద్వారా విడుదల చేసే నియంత్రణ ప్రక్రియలో ఇరిగేషన్ అధికారులు వున్నారు. రిజర్వాయర్ల ద్వారా దిగువకు వదిలే వరద నీటితో ఆయకట్టు ప్రాంత ప్రజలకు గానీ, పంట పొలాలకు గానీ ఎలాంటి నష్టం వాటిల్లే అవకాశాలు లేకుండా ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా వున్నారు.

## పొలతల పుణ్యక్షేత్రాన్ని మాస్టర్ ప్లాన్‌తో అభివృద్ధి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)



కృష్ణనాయక్, ఆలయ సిబ్బంది పూర్ణకుంభ స్వాగతం పలికారు. పొలతల మల్లికార్జునుని దర్శనానంతరం ఆలయ పరిసరాలు అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి, నాయకులు పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కమలాపురం నియోజకవర్గంలోని 90 దేవాలయాలకు ధూప, దీప, నైవేద్యాలకు నిధులు విడుదల చేయడం గమనార్హం. అనంతరం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, ఎంతో పుణ్యం చేసుకుంటే గానీ ఆ దేవదేవుని సన్నిధిలో సేవ చేసుకునే భాగ్యం కలగదని అలాంటి భాగ్యం ఈ పాలక మండలికి కలగటం సంతోషదాయకమని, చైర్మన్‌గా నియమింపబడ్డ రాజారెడ్డి పాలకమండలి సభ్యులను సమన్వయం చేసుకుంటూ దేవాలయ అభివృద్ధికి తోడ్పడుతూ, భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని ప్రవర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## తుఫాన్ కారణంగా వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

ప్రజా వైద్యాధికారి సౌదాగిరి రమేష్

కడప క్రైమ్ మేజర్ న్యూస్ :

తుఫాను ప్రభావం వల్ల వర్షాలు అధికంగా పడటంతో ప్రజలకు ఎటువంటి అంటూ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని మలేరియా విభాగ అధికారులకు నగరపాలక సంస్థ వైద్యాధికారి డాక్టర్ రమేష్ సూచించారు. శనివారం నగర పర్యటనలో భాగంగా మలేరియా అధికారులతో అంటూ వ్యాధులు ప్రబలకుండా దోమలు ఉత్పత్తి కాకుండా నిలువ ఉన్న నీళ్లలో ఆయిల్ బాల్స్, ఫాగింగ్ ,బ్లీచింగ్ పౌడర్, తప్పకుండా ఉపయోగించాలని అధికారులకు తెలిపారు. వర్షాలు అధికంగా పడడంతో మురుగు కాలువలలో నిల్వ ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు సిబ్బందితో తొలగిస్తూ మురుగునీరుపారే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గార్బేజ్ పాయింట్ వద్ద చెత్త పూర్తిగా తీసివేసి ఆ ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సానిటరీ సిబ్బందికి తెలిపారు. అనంతరం నగరపాలక సంస్థలో శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న ఆప్కాస్ ఉద్యోగి మృతి చెందిన వార్త విని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్ లు సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పొంచి ఉన్న మరో తుఫాన్!

(మొదటి పేజీ తరువాయి)

క్షేత్ర స్థాయి అధికారులతో శనివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ.. మండలాల వారీగా చెరువు కట్టలు, కాలువ గట్ల పరిరక్షణపై దృష్టి పెట్టాలని, వాగులు, వంకలు, కుంటల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో చిన్నపిల్లలు, యువకులు అత్యుత్సాహంగా కాలువలు, కుంటలు, చెరువులకు ఈతకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధికారులు మొదలు నియోజకవర్గ, మండల, సచివాలయ, గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి సిబ్బంది వారి వారి ప్రధాన కార్య స్థానాలలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల ధాటికి జిల్లాలోని కుందూ, పెన్నా పరివాహక ప్రాంతాలతో పాటు మరి కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయన్నారు. అందుకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని ప్రాథమిక అంచనా వేస్తున్నారన్నారు.

**ముందస్తు షెల్టర్లు ఏర్పాటు చేయండి..**

జిల్లాలో ఇప్పటివరకు ఎక్కడా ప్రాణ నష్టం జరగలేదని, అంతే కాక మరికొన్ని చోట్ల గ్రామీణ రోడ్లు, కొన్ని నిర్మాణాలు పాక్షికంగాదెబ్బతిన్నాయన్నారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల సాగు చేసే రైతులను అప్రమత్తం చేయాలని పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై రైతులను అప్రమత్తం చేయాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. తుఫాను ఇంకా కొనసాగుతుండడంతో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. విపత్తు సమయంలో ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది మరింత బాధ్యతతో వారి విధులను నిర్వర్తించాలన్నారు. ముందస్తు జాగ్రత్తగా తాత్కాలిక షెల్టర్లను సిద్ధం చేసుకోవాలని మండల తహశీల్దార్లను ఆదేశించారు.

**ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు..**

అత్యవసర సహాయ సమాచార నిమిత్తం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కంట్రోల్ రూంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్ డిఓ కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, కడప కంట్రోల్ రూమ్ : 08562-246344
ఆర్డీవో కార్యాలయం కడప : 08562 – 295990
జమ్మలమడుగు : 95028 36762
బద్వేలు : 6301432849
పులివెందుల : 8919134718

భారీవర్షాలకు సంబంధించి ఏదైనా సమాచారాన్ని ఆయా రెవెన్యూ డివిజన్ల కంట్రోల్ రూమ్ నెంబర్లకు కాల్ చేసి తెలుసుకోవచ్చని, ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబర్లతో పాటు ఆయా మండలాల తహసీల్దార్ కార్యాలయాలకు కానీ ఫోన్ ద్వారా తెలియజేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సూచించారు.

# బాధితులకు సరైన న్యాయం అందాలి!

(మొదటి పేజీ తరువాయి)

గురించి, జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదై కోర్టుల్లో వివిధ దశల్లో పెండింగ్ ట్రయల్ కేసులు మరియు అక్విటల్ కేసులు సంబంధించిన పలు విషయాలపై, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ జిల్లా లో నమోదైన ముఖ్యమైన కేసులలో దర్యాప్తులు మొదలు నుండి కోర్టులలో ఆ కేసులు పూర్తి అయ్యేంతవరకు వచ్చే విషయాల పై, సాంకేతిక లోటుపాట్లతో కోర్టులో కేసులు వీగిపోకుండా నిందితులకు శిక్షలు పడేందుకు తీసుకోవలసిన చర్యలు, కేసులు ఫైలింగ్ చేసే విధానం తదితర విషయాలను వారితో చర్చించారు. తీవ్రమైన నేరాల్లో కోర్టు విచారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియ చేసారు. అలాగే కేసుల నమోదు నుండి, వ్యవస్థీకృత నేరాల దర్యాప్తులు, సాక్ష్యాల సేకరణ, ప్రాపర్టీ సీజ్ మరియు అట్టాచ్మెంట్, కోర్ట్ లలో ట్రయల్ జరిగే సమయంలో తలెత్తే సందేహాలను పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎస్పీకి నివృత్తి చేశారు. పోలీస్ అధికారులు కేసుల దర్యాప్తులు, ట్రయల్స్ ను వేగవంతం చేయాలని, నిందితులకు సంబంధించిన వారెంట్లు, సమన్లను సత్వరమే అమలుపరచి, సాక్షులను సరియైన బ్రీఫింగ్ తో కోర్టు లో హాజరు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని, కోర్ట్ ట్రయల్ ప్రతి దశలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసు అధికారులు సమన్వయంతో గుడ్ ట్రయల్ మానిటరింగ్ చేస్తూ కేసుల్లో శిక్ష పడే విధంగా పని చేయాలని కోరారు. కోర్టు లైజన్ సిబ్బంది పోలీసు స్టేషన్‌కు, న్యాయస్థానాల మధ్య అనుసంధానంగా వ్యవహరిస్తూ నిబద్ధతతో పనిచేయాలని, కోర్టుకు సంబంధించిన ఎలాంటి రికార్డులు పెండింగ్‌లో పెట్టవద్దని, ఎప్పటికప్పుడు రికార్డులను చెక్ చేసుకోవాలని సూచించారు. ఎప్పుడైతే నేరం చేసిన వారికి శిక్ష పడుతుందో అప్పుడే బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని తద్వారా ప్రజలకు పోలీసులపై, న్యాయస్థానంపై నమ్మకం కలుగుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ శ్రీమతి ఖదీరున్ బీ, కోర్ట్ మానిటరింగ్ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఎస్.వినయ్ కుమార్ రెడ్డి, జిల్లాకు సంబందించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు మరియు కోర్టు మానిటరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తితో....పండు టాకుల ప్రాణత్యాగం!

(మొదటి పేజీ తరువాయి)

జీవితం ఎలా అనే ఆలోచనతో ఇద్దరు ఒకసారి ఆత్మహత్య చేసుకోవాలని భావించినట్లు తెలుస్తోంది శనివారం ఉదయం జరిగిన ఈ దురదృష్ట సంఘటన రాజుపాళెం మండలంలోని పుణ్యక్షేత్రమైనవెల్లాల సమీపంలోని కుందూ నదిలో జరిగింది వివరాల్లోకి వెళితే పెద్దముడియం మండలం ఉప్పలూరు గ్రామానికి చెందిన గొంగటి రామసుబ్బారెడ్డి(81) గొంగటి నాగ మునెమ్మ(76) అనే వృద్ధ దంపతులు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవాలని తలంపుతో పుణ్యక్షేత్రమైనవెల్లాలకు చేరుకున్నారు అక్కడ శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామిని దర్శించుకుని అక్కడే అన్నదాన కార్యక్రమంలో భోంచేసి సమీపంలోని కుందూ నది వద్దకు చేరుకున్నారు ఒడ్డునే ఉన్న గంగమ్మ విగ్రహం వద్ద కాయ కర్పూరం సమర్పించి నదిపై నిర్మించిన పాత వంతెన పై నుంచి ఆ వృద్ధ దంపతులు ప్రవహిస్తున్న నీటి ప్రవాహంలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు నదిలో కొట్టుకుపోతున్న వృద్ధ దంపతులను స్థానికులు చూసి కేకలు వేయడంతో వెల్లాల గ్రామానికి చెందిన పెద్ద మెద్దుల గురప్ప అలియాస్ శేషు ప్రాణాలకు తెగించి వారిని కాపాడేందుకు ఈత కాయలను కట్టుకుని నదిలోకి దూకాడు ఆ దంపతుల్లో గొంగటి రామసుబ్బారెడ్డిని ఎలాగోలా కాపాడి ఒడ్డుకు చేర్చాడు నదిలో గల్లంతైన వృద్ధురాలు గొంగటి నాగ మునెమ్మ ఆచూకీ కోసం ప్రొద్దుటూరు అగ్నిమాపక సిబ్బంది స్థానిక రాజుపాళెం ఎస్ఐ వెంకటరమణ ఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు కుందునదిలో23470 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉండడంతో గాలింపు చర్యలకు ఇబ్బందిగా మారింది ఫైర్ సిబ్బంది కుందూ నది వద్దకు బోటును తీసుకొచ్చి గాలింపు చర్యలు చేపట్టాలని చూశారు నది ఉధృతికి సాధ్యం కావడం లేదు నదిలో గల్లంతయిన వృద్ధురాలు బ్రతికి బయటికి రావడం అసాధ్యమనే చెప్పవచ్చు రాజుపాళెం తాహశీల్దార్ మనోహర్ రెడ్డి ఎంపీడీవో రామనాథరెడ్డి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హుస్సేన్ రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకున్నారు సంఘటన సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు ప్రాణాలతో బయటపడిన వృద్ధునితో మాట్లాడారు వృద్ధునికి ధైర్యం చెప్పారు వృద్ధురాలైన ఆయన భార్య ఆచూకీ కోసం నదిలో గాలింపుకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు ఈ సంఘటనపై గొంగటి రామసుబ్బారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజుపాళెం పోలీసులు తెలిపారు రామ సుబ్బారెడ్డి కి ఇద్దరు కుమారులు ఉన్నారని ఒకరు టెలికం డిపార్మెంట్లో ఉద్యోగం చేస్తుండగా మరొక కుమారుడు వ్యాపారం పనులు నిమిత్తం వేరే పట్టణాల్లో నివాసం ఉంటున్నారని తెలిపారు ఈ వృద్ధ దంపతులకు ఏడెకరాల భూమి ఉందని ఆ భూమిని కౌలుకి ఇచ్చి ఆ వచ్చిన డబ్బులతోజీవనాధారం సాగిస్తున్నారని వయస్సు రీత్యా షుగరు బిపి ఇతర అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు రామ సుబ్బారెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలపడం జరిగింది.

**ప్రాణం కాపాడిన సాహసి పెద్ద మెద్దుల గురప్ప**

**వృద్ధుడిని కాపాడిన వైనం**



ఉధృతంగా ప్రవహిస్తున్న కుందునదిలో ప్రాణ త్యాగం చేసుకునేందుకు పాల్పడిన వృద్ధ దంపతుల్లో ఒకరైన గొంగటి రామసుబ్బారెడ్డిని అతి సాహసోపేతంగా నదిలోకి దూకి కాపాడిన వ్యక్తి పుణ్యక్షేత్రమైనవెల్లాల గ్రామానికి చెందిన పెద్ద మెద్దుల గుర్రప్ప అలియాస్ శేషు వృద్ధుడైన రామసుబ్బారెడ్డిని రక్షించినందుకు మండల ప్రజలు అధికారులు ప్రశంసలు కురిపించారు కుందునదిలో కొట్టుకుపోతున్న వృద్ధ దంపతుల సమాచారం తెలుసుకొని గుర్రప్ప పరిగెత్తుకుంటూ నది వద్దకు చేరుకున్నాడు నడుముకు ఈత కాయలు ధరించి నదిలోకి దూకి కొట్టుకుపోతున్న ఇరువురిని కాపాడేందుకు ప్రయత్నించాడు ఆ ప్రయత్నంలో వృద్ధుడు గొంగటి రామసుబ్బారెడ్డి ఒకరిని రక్షించగలిగాడు ఇందులో గ్రామ సేవకులు సహాయ సహకారాలు అందించారు

## క్రీడా పోటీల్లో శ్రీచైతన్య ఘన విజయాలు

**క్రీడల్లో రాణించినప్పుడే భవిష్యత్‌కు పునాది**

**బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్కూల్ ఆఫ్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు ఘన విజయాలను సొంతం చేసుకున్నట్లు కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అండర్ -14,17 విభాగంలోని బాస్కెట్‌బాల్ పోటీల్లో జివి.చరణ్, ఎస్.భారత్వాజ్ రెడ్డి అంతర్ జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. ఎస్.మనోజ్, పివి.చరణ్ స్టాండ్ బై జాబితాలో నిలిచారు. అలాగే డివిజనల్ స్థాయి వివిధ ఈవెంట్‌ల్లో కె.గౌతమ్, జీ.తేజవర్ధన్, ఏ.సంతోష్, వై.అరుణ్ కుమార్ రెడ్డి, మైనావతిలు ఉత్తమ ప్రతిభకనబర్చి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అనంతరం కరెస్పాండెంట్ మాట్లాడుతూ తమ విధ్యార్థులు ఇదేతరహా ప్రతిభతో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో అద్భుత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో రాణించినప్పుడే భవిష్యత్‌కి పునాది వేసినట్లేనని అభిప్రాయ పడ్డారు. చదువు, క్రమశిక్షణ, ఆటల పోటీలు, క్రీడల పోటీలతో తమ వ్యక్తిత్వ వికాసం పెరిగి ఏదైనా సాధించగలమన్నా ఆత్మ విశ్వాసం పెరుగుతుందని, అందుకు అనుగుణంగా కృషి చేయాలని విధ్యార్థులను ప్రోత్సాహం అందించారు. అంతేకాకుండా విధ్యార్థులను ప్రోత్సాహం అందించిన పిఇటి మాస్టర్లు, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

## జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై స్పెషల్ డ్రైవ్

**నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీస్ శాఖ కొరడా.**

**2,44,950 రూపాయలు జరిమానా విధింపు**




**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని పోలీస్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపే వారిపై పోలీస్ అధికారులు కొరడా ఝుళిపించారు. జిల్లా వ్యాప్తంగా 70 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి 219 ద్విచక్ర వాహనాలు, 21 ఆటోలు, ఒక గూడ్స్ ఆటో సీజ్ చేశారు. 950 మందిపై ఎం.వి యాక్ట్ కేసులు నమోదు చేసి రూ. 2,44,950 జరిమానా విధించినట్లు తెలిపారు. 2024 సం.లో 296 మంది రోడ్డు ప్రమాదాల వల్ల మరణించారని, ఈ ఏడాది ఇప్పటివరకు 276 మంది మరణించడం జరిగిందని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ సహకరించాలని ఎస్పీ కోరారు.

## ఈ నెల 27న జిల్లా పోలీస్ కార్యాలయంలోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

**జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్**

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ఈ నెల 27 న సోమవారం జిల్లాలో అధిక వర్షపాతం కురిసే అవకాశం ఉన్న కారణంగా వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించవలసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గుర్తించి వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రమునకు ఫిర్యాదుల పరిష్కారానికి రావద్దని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ వ్యాఖ్యలు హాస్యాస్పదం

**ఇది కేవలం సాకులు మాత్రమే**

**కాంగ్రెస్ సీనియర్ నేత డా. ఎన్టీఆర్**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని, పులివెందులతో సహా అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేశామని ప్రభుత్వ వ్యాఖ్యలు హాస్యాస్పదం అని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి(ఎన్టీఆర్) అన్నారు. శనివారం ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడారు. రూ. 6 వేల కోట్లతో పులివెందులతో సహా అన్ని వైద్య కళాశాల భవనాలు, మౌలిక సదుపాయాలను పూర్తి చేయవచ్చున్నారు. 2025-26 రాష్ట్ర వార్షిక బడ్జెట్ రూ.3,22,580 కోట్లు అయితే రూ. 6 వేల కోట్లు చాలా స్వల్పమే అన్నారు. ఆ వైద్య కళాశాలలను ఆర్థిక సహాయం చేస్తామని నాబార్డు ఒప్పందం కూడా చేసుకుందన్నారు. దీన్ని బట్టి చూస్తే నిధుల కొరత అనేది కేవలం సాకు మాత్రమే అని వెల్లడించారు. పులివెందుల వైద్య కళాశాలకు సంబంధించి రూ. 500 కోట్లకు, రూ.420 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఆసుపత్రి, నర్సింగ్ భవనాలు వంద శాతం పూర్తేందని, వైద్య కళాశాల భవనాలు, క్వార్టర్లు, వివిధ మౌలిక వసతులు 60 శాతం మేర పూర్తైనట్లు వివరించారు. నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ), పులివెందులకు వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి సంతృప్తి చెందిన తర్వాతనే 50 మెడికల్ సీట్లు మంజూరు చేశారన్నారు. ఆ సీట్లు వద్దని ఎన్ఎంసీ కి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిన తర్వాతే వీటిని ఉప సంహరించుకున్నట్లు తెలిపారు. పులివెందుల మెడికల్ కళాశాల పరిసరాల్లో ఎకరా భూమి విలువ రూ.2 కోట్లు పైనే ఉందని, ఆ భూమిని ప్రైవేట్, కార్పొరేట్ వ్యక్తులకు ఎకరా నూరు రూపాయల చొప్పున ధారాదత్తం చేయాలని అనుకోవడం చాలా శోచనీయమన్నారు. వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయడం టిడిపి వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఆశయాలకు విరుద్ధమన్నారు. పేద విద్యార్థులు వైద్య విద్యకు, పేద రోగులు ఉచిత వైద్యానికి దూరం అవుతారన్నారు. కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీఓ 590 ని ఉప సంహరించు కోవాలని, లేకపోతే ఆ జీఓనే ఉరితాడు అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## 27, 28న పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీలకు సెలవు

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్**

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: "మొంథా"తుపాను నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, మరియు అంగన్వాడీ కేంద్రాలకు ఈ నెల 27,28 వ తేదీలలో (సోమవారం, మంగళ వారం)సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రాబోవు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్.ఐ

**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండల పరిధిలోని ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి చేయడం ఏమనగా గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా, మరియు వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో రాబోవు నాలుగు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పాత ఇళ్ళు, మట్టి మిద్దెలు కూలడానికి/ పడిపోవడానికి అవకాశమున్నందున మరియు అందువల్ల ఏమైనా జరగడానికి అవకాశం ఉన్నందున అలాంటి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు దయచేసి అక్కడ ఖాళీ చేసి మీకు దగ్గరలోని సురక్షితమైన ప్రదేశంలో/ఇళ్లలో ఉండాలని విజ్ఞప్తి. అలాగే ఇళ్ల దగ్గర కానీ, పొలాల దగ్గర కానీ తడి చేతులతో లేక తడి బట్టలతో కరెంటు ఆన్ చేయడం ప్రమాదకరం. అలాగే ఎక్కడైనా వంకలు వాగులు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షం పడే సమయంలో ఎవరు అనవసర ప్రయాణాలు చేయవద్దు. ముఖ్యంగా చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని విజ్ఞప్తి. ఏమైనా పోలీసు సహాయార్థం కు ఈ నెంబర్ కు 9121100632 ఫోన్ చేయాలని ఎస్సై తిమోతి కోరారు.

## వర్షాలు కారణంగా స్కూళ్లకు సెలవులు



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు 27/10/2025 మరియు 28/10/2025 వ తేదీలలో వాతావరణ శాఖ వారి సూచనలు మరియు హెచ్చరికల ఆధారంగా తీవ్రమైన వర్షాలు తుఫాను ఉన్న కారణంగా, అన్ని పాఠశాలలకు అనగా ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ మరియు అంగన్వాడి పాఠశాలలకు రెండు రోజులు అనగా 27/10/2025 మరియు 28/10.2025వ తేదీలు సెలవు ప్రకటించడం అయినది అని జిల్లా విద్యాశాఖ అధికారి, డాక్టర్ యస్. షంషుద్దీన్ తెలియజేశారు. జిల్లాలోని ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు వారి పరిధిలో ఉన్న పాఠశాలలకు పై ఆదేశాలను తప్పనిసరిగా తెలియజేయవలసిందిగా ఆదేశించడమైనది

## 2029లో వైసీపీ అధికారమే లక్ష్యంగా గ్రామ, వార్డు కమిటీల ఏర్పాటు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** 2029లో వైసీపీ అధికారమే లక్ష్యంగా గ్రామ, వార్డు కమిటీల ఏర్పాటు జరుగుతోందని కమిటీల స్టేట్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు వజ్ర భాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం దొరసానిపల్లె గ్రామంలోని శేగిరెడ్డి కళ్యాణమండపం నందు వైయస్‌ఆర్సీపీ ప్రొద్దుటూరు నియోజకవర్గం గ్రామ స్థాయి కమిటీల నియామక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయడం, తిరిగి వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా ఈ గ్రామ, వార్డు కమిటీల ఏర్పాటు జరుగుతోందని, ఇందులో సభ్యులైన వారికి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గుర్తింపు కార్డు అందిస్తారని, వారి వివరాలు కూడా ఆయన డాష్ బోర్డులో వుంటాయని వివరించారు. ఈ గ్రామ, వార్డు కమిటీలకు పరిశీలకులని నియమించి వారి ద్వారా క్షేత్ర స్థాయి నుంచి ప్రజా సమస్యలు తెలుసుకోవచ్చున్నారు. ఈ కమిటీలలో కేవలం వైసీపీ పట్ల నిబద్ధతతో పనిచేసే వారికి మాత్రమే స్థానం కల్పించడంతో పాటు వైసీపీ మద్దతుదారులనే ఎంచుకోవాలని సూచించారు. టిడిపి వారిని, అధికారానికి అనుగుణంగా పార్టీ మారే వారికి స్థానం లేదన్నారు. దాదాపు 14,000 మందితో ఈ కమిటీల ఏర్పాటు జరుగుతోందని తెలిపారు. త్వరలో వైసీపీ అధికారంలోకి రాగానే కార్యకర్తలు ఆశించిన గౌరవం, గుర్తింపు, ప్రాధాన్యత లభిస్తుందని వివరించారు. జగన్ మోహన్ రెడ్డి జన్మదినం రోజున ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం రచ్చబండ నిర్వహిస్తామని వివరించారు. ప్రతి ఒక్క గ్రామ, వార్డు కమిటీల సభ్యులు వైసీపీ అధికారమే పరమావధిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్‌ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, కడప జిల్లా పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్‌ఆర్ కడప జిల్లా అధ్యక్షులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైయస్ ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు,మహిళా విభాగం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## "మొంథా" తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఈ నెల 27,28 జిల్లాలో భారీ వర్షాలు**

**రెడ్ ఎలర్ట్ జారీ నేపధ్యంలో అధికారులు ముందస్తు ప్రణాళిక**

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్**



**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:** మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో రానున్న 27,28 తేదీల్లో భారీ వర్షాలు కురువ నున్నాయని ఇందుకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం, ప్రజలు కూడా అప్రమత్తం ఉండాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు రూమ్ హాలులో "మొంథా"తుఫాన్ వర్షాలను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లాఅధికారులు, ఆర్డీవోలు,మండలఅధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ "మొంథా" తుఫాన్ ప్రభావం జిల్లాకు కూడా తగిలే ప్రభావం ఉన్నందున.. ఎలాంటి పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తం ఉండాల్సిన అవసరం ఉందన్నారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని.. ఈనెల 27, 28వ తేదీలలో రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో భారీ వర్షాలు నేపథ్యంలో సమర్ధవంతంగా విపత్తు నుఎదుర్కొనేందుకు కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. ఎక్కడా కూడా ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే రెస్క్యూ బృందాలు, బోట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అలాగే ఎఫెక్ట్ ఏరియాలలో ఉన్న ప్రెగ్నెంట్ మహిళలు, హెల్త్ సమస్యలు ఉన్న వృద్ధులను ముందస్తు చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు,జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు,మండల స్పెషల్ అధికారులు, తహశీల్దారులు కమిషనర్లు, కలెక్టరేట్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను శుభ్రతగా ఉంచుకొంటె

## సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారు.. - మెడికల్ అధికారి డాక్టర్ సౌమ్య ..

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోండి. ఆరోగ్యంగా పంతులుగా ఉంటారని యు పి హెచ్ సి కోటవీధి మెడికల్ అధికారి డాక్టర్ సౌమ్యఅన్నారు పట్టణంలోని షిర్డీ సాయిరాం హైస్కూల్ నందు దోమల నివారణ సమావేశంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ ఎక్కువగా దోమల వల్ల వచ్చే వ్యాధుల్లో డెంగు వ్యాధి ఎడిస్ ఈజిప్టై అనే ఆడదామ కుట్టడం వల్ల ఈ వ్యాధి వస్తుందని ఈ వ్యాధి లక్షణాలు విపరీతమైన జ్వరము ఒళ్ళు నొప్పులు కంటి వెనక భాగాన నొప్పి ఇకారమైన వాంతులు ఒళ్ళు పైన చన్నటి ఎర్రటి మచ్చలు ఉంటే ఇది డెంగు లక్షణాలుగా గుర్తించాలని అన్నారు వాతావరణం పూర్తిగా మారిందని అలాగే వర్షాలు ఎక్కువ పడుతున్నాయని నీరు కాచి వడగట్టి తాగాలి అన్నారు రెండు మూడు రోజుల్లో మించి నీటి నిలువలు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి ఈ దోమల వల్ల డెంగు మలేరియా చికెన్ గునియా బోధకాలు మెదడువాపు జ్వరాలు వస్తాయన్నారు లార్వా వల్ల వచ్చే నష్టాలు విద్యార్థులకు చెప్పడం జరిగింది అలాగే హ్యాండ్ వాష్ గురించి దోమల నివారణకి మస్కిటిల్ ఆల్



ఔట్ ఆరోగ్యానికి హానికరమని రాత్రిపూట వేపాకు పొగ దోమలు అంతరించడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలని దోమ పుట్టకుండా కొట్టకుండా చూసుకోవాలన్నారు ప్రతిరోజు సిబ్బంది చేత జరాలపై వ్యాధుల బారిన పడకుండా ప్రజలను చైతన్య పరుస్తున్నామన్నారు ఈ సర్వేలో జ్వరాలు పూర్తిగా అదుపులో ఉన్నాయన్నారు ఈ కార్యక్రమానికి హెడ్మాస్టర్ కృష్ణారెడ్డి ఉపాధ్యాయ బృందము హెల్త్ అసిస్టెంట్ ఎస్ శ్రీరామయ్య ఏఎన్ఎం చైతన్య ఆశ పద్మ పాల్గొన్నారు.

## అంజన్న ఆలయంలో కార్తీకమాస పూజలు

### ప్రత్యేక అలంకారంలో వీరాంజనేయ స్వామి



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తీక మాసం ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు మాట్లాడుతూ కార్తీక మాసంలో ఉదయాన్నే చన్నీటి స్నానమాచరించి మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని, అంతేకాకుండా మంగళవారం శనివారాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు

## నేడు ఎస్ టి యు రీజియన్ సర్వ సభ్య సమావేశాన్ని జయప్రదం

### - చేయండి ఎస్ టి యు అధ్యక్షులు వెంకటరెడ్డి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారం లో ఎల్లప్పుడూ ముం దుండే రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, నేడు పోరుమామిళ్ల రీజియన్ సర్వసభ్య సమావేశం 26.10. 2025 న ఉదయం 10 గంటలకు దంతెలపల్లి దగ్గర శ్రీ సత్య నారాయణ స్వామి కళ్యాణ మండపంలో జరగనున్నది. సమావేశంలో ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలు మరియు విద్యారంగ సమస్యల పైన చర్చ జరగనున్నది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి , జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు హాజరుకానున్నారు. కావున పోరుమామిళ్ల రీజియన్ లోని కలసపాడు, కాశి నాయన, బి.కోడూరు, పోరుమామిళ్ల మండలంలోని ఎస్ టి యు కార్యకర్తలు, ఉపాధ్యాయులు అందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఎస్ టి యు కలసపాడు మండల శాఖ అధ్యక్షులు చిన్నపురెడ్డి వెంకట రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు

## వార్డ్ శానిటేషన్ సిబ్బంది సమస్యలకు కృషి చేస్తా

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి హామీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలో వార్డ్ శానిటేషన్ , పర్యావరణ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డినిమర్యాదపూర్వకంగా కలిసి తమ సేవా సంబంధిత సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా సిబ్బంది ఉద్యోగ చార్ట్ స్పష్టత, ప్రమోషన్లలో ప్రాధాన్యత, క్రమబద్దీకరణ, వంటి పలు అంశాలపై తమ అభ్యర్థనలను ఎమ్మెల్సీ కి తెలియజేశారు.ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి ఈ అంశాలను మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి డా. పొం గూరు నారాయణ దృష్టికి తీసుకెళ్లి,త్వరితగతిన పరిష్కార మార్గం చూపేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీ డబ్ల్యూఈఎస్51/2024 అసోసియేషన్ ప్రతినిధులు, మరియు పలు వార్డ్ శానిటేషన్ %ట% పర్యావరణ విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు శిల్పరామంలో కరెంటు విజిలెన్స్ వారోత్సవాల సాంస్కృతిక వేడుకలు



**కడప మేజర్‌న్యూస్ :** కడప శిల్పరామంలో నేడు సాయంత్రం 5:30 గంటలకు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కడప వారి సౌజన్యంతో కరెంటు విజిలెన్స్ వారోత్సవాలు ఘనంగా నిర్వహిం చనున్నట్లు శిల్పరామం పరి పాలన అధికారి ఎస్.కృష్ణ ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ కళావేదికపై బుర్ర కథలు, జానపద గీతాలు, జానపద నృత్యాలు,అలాగే ప్రేక్షకులను అల రించే ఆధునిక నృత్య ప్రదర్శనలు ఉంటాయ న్నారు.కడప నగర ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఈ సాంస్కృతిక వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## డ్రిప్ పరికరాలు తో అధిక దిగుబడులు.. ఏ.పి.డి సిరిగిరెడ్డి మురళి మోహన్ రెడ్డి

### దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు డ్రిప్ పరికరాలు అందజేస్తాం

**వేముల మేజర్‌న్యూస్ :** రైతు సోదరులు డ్రిప్ పరికరాల ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అని ఏపి యం ఐ పి కడప ఏ.పి.డి సిరిగిరెడ్డి మురళి మోహన్ రెడ్డి అన్నారు.శనివారం ఉదయం పులివెందుల నియోజకవర్గం వేముల మండలం లో డ్రిప్ పరికరాలు అమర్చిన తోటలను ఏపి యం ఐ పి కడప ఏ.పి.డి సిరిగిరెడ్డి మురళి మోహన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏపి యం ఐ పి కడప ఏ.పి.డి సిరిగిరెడ్డి మురళి మోహన్ రెడ్డి మాట్లాడుతూ డ్రిప్ పరికరాలు అమర్చిన తోటలను సందర్శించారు,డ్రిప్ పరికరాలపై రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు డ్రిప్ పరికరలను అందిస్తుందని, ఇప్పటికే అన్ని గ్రామాల్లో డ్రిప్, స్పింక్లర్స్ ను అందిస్తున్నామన్నారు, దరఖాస్తు చేసుకున్నటు వంటి రైతులకు వెంటనే డ్రిప్ పరికరాలు అందిస్తామని, ప్రతి ఒక్కరు డ్రిప్ పరికరాలతో వ్యవసాయం చేయడం లాభదాయకం అని వారు అన్నారు,ఇరిగేషన్ అనేది రూట్ జోన్ ల్లో పంటలకు నీటిని మరియు పోషకాలను అనువర్తించే సమర్థవంతమైన విధానం డ్రిప్ పద్దతి అని,డ్రిప్ వాడకం వల్లనీటి నష్టాలను కనిష్టం చేయడం ద్వారా 50% వరకు సాగు నీటిని ఆదా చేస్తుంది అని,అలాగే విద్యుత్ వినియోగాన్ని ఆదా చేయడం జరుగుతుంది అని,నాణ్యమైన అభివృద్ధితోపాటు దిగుబడిలో 30% కంటే ఎక్కువ పెరుగుదల వస్తుంది అని,పొలంలో తయారు చేయడం, ఇరిగేషన్, కలుపు తీయడం మరియు ఎరువుల దరఖాస్తు సమయంలో 70% వరకు లేబర్ ఛార్జీలను ఆదా చేయడం జరుగుతుంది అని,50% తగ్గించిన ఎరువులపై ఖర్చు మరియు ఎరువులను డ్రిప్ సిస్టమ్ ద్వారా సమర్థవంతంగా వినియోగించుకోవచ్చు అని,డ్రిప్ ద్వారా నీటి పారుదల కొరకు సెలైన్ నీటిని ఉపయోగించే అవకాశం ఉంది అని,వాతావరణ తేమ తక్కువగా ఉండటం వల్ల చీడపీడల దాడి తక్కువగా ఉంటుంది అని,డ్రిప్ ఇరిగేషన్ అమలు



చేయడం ద్వారా సాగు మొత్తం ఖర్చు 40% వరకు అధా అవుతుంది అని వారు అన్నారు, డ్రిప్ పద్ధతిలో అరటి పంట లో అధిక దిగుబడి సాధించవచ్చు అని, అరటిలో అధిక వర్షాల వలన సిగటోగ ఆకు మచ్చ తెగులు వస్తుందని సరైన యాజమాన్య పద్ధతులు పాటించి నివారించుకోవాలి అని తెలియజేశారు. సిగటోగ ఆకు మచ్చ తెగులు సోకిన ఆకులు శిలీంద్ర ద్రావణి మందులు పిచికారి చేసిన తర్వాత మాత్రమే కత్తిరించి తీసివేయడం మంచిదన్నారు. ప్రారంభదశలో ఉన్నప్పుడు కార్బండిజమ్ మాంకోజెబ్ లేదా షాప్ మినరల్ ఆయిల్ వంటివి కలుపుకొని పంట ఆకులు తడిచే విధంగా పిచికారి చేయాలని సూచించారు అలాగే పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా రైతు బరోసా కేంద్రం వద్ద డ్రిప్ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించరు.రైతులకు 10 ఎకరాల వరకు 90% సబ్సిడీ వస్తుంది అని,అలాగే ఎస్సీ ఎస్టీ రైతులకు 5 ఎకరాల వరకు ఉచితం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో వీరితో పాటు అధికారులు యం ఐ ఏ ఓ నాగేష్,కడప జిల్లా మేఘ కంపెనీ డి సి ఓ చల్లా సునీల్ కుమార్ వివిధ కంపెనీల ప్రతినిధులు, సిబ్బంది రైతులు ఉన్నారు.

## చంద్రబాబు కృషి ఫలితమే విశాఖకు గూగుల్

### ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకే ష్ కృషి ఫలితమే విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రానుందని, లక్షలా దిమందికి ఉద్యోగాలు రానున్నాయని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. నగరంలోని ద్వారకా నగర్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గూగుల్ డేటా ప్రాజెక్టు ద్వారా ఉద్యోగాలు రావని, కేవలం 10 మంది వాచ్మెన్లు మాత్రమే నియమిం పబడతారని వైసిపి నాయకులు చెప్పడం మిడి,మిడి జ్ఞానమే అన్నారు. కియా మోటార్స్ ను అనంతపురం లో ప్రారంభిస్తే, నానా ఇబ్బందులు పెట్టారని చెప్పారు. రాష్ట్రానికి మంచి చేయకపోయినా చెడు చెయ్యకూడదన్నారు. కడపలో దత్తత తీసుకున్న ఐటీసీకి ప్లాంట్ ఏర్పాటు కోసం ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని, నేరుగా చెత్త సేకరణ కోసం వందమంది మహిళలను నియమించుకోవడం జరిగిందన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో చెత్త పన్నులు వసూలు చేసి, లక్షల టన్నుల చెత్తను మాత్రం ఉంచారని చెప్పారు. దత్తత తీసుకున్న ఐటీసీ కంపెనీ అధికారులను, మహిళలను భాగస్వామ్యం చేస్తూ కడపను అభివృద్ధి చేస్తుందని అన్నారు. నివాసాల్లో చెత్తను ఇష్టానుసారంగా కాలువల్లో వేయడం వల్ల మురుగు నిలిచి, దోమల ఉత్పత్తి వల్ల అనారోగ్యాలకు గురి కావడంతో పాటు వర్షపు నీరు కాలువల ద్వారా తొలగక రోడ్లపై చేరుతుందని, ఇంటి వద్దకు వచ్చే చెత్త బండికే చెత్త ఇవ్వాలన్నారు. కడప అభివృద్ధి పై గత పాలకులు ఆలోచించలేదని, కడపను అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

# మంత్రికి టిడిపి నేతల ఘన స్వాగతం



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ రితీష్ రెడ్డికి చెన్నూరులో టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు.పోలతలలో జరిగే దేవాదాయ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి వెళ్తున్న మంత్రిని చెన్నూరులో ఆపి టిడిపి నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువా కప్పి సత్కరించారు. అనంతరం మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పోలతలకు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కే.విజయభాస్కర్ రెడ్డి, ఇంద్రిరెడ్డి శివారెడ్డి,రామన శ్రీలక్ష్మి,మన్నె మోహన్ రెడ్డి, ఆకుల చలపతి,ఆకుల ప్రసాద్ బాబు,చంద్రశేఖర్ రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బుడ్డ సెనగ విత్తన పంపిణీ రిజిస్ట్రేషన్ మొదలుపెట్టండి

### రైతు సేవా కేంద్ర సిబ్బందికి ఆదేశం.. ఏ.వో. సుమంత్ రెడ్డి.



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండల వ్యవసాయాధికారి కార్యాలయం నందు ఈ రోజు శనివారం నాడు వ్యవసాయ సిబ్బంది కి బుడ్డ శనగ విత్తన పంపిణీ కార్యక్రమం పై విధివిధానాలు గురించి మండల వ్యవసాయాధికారి సుమంత్ రెడ్డి గారు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.అందులో భాగంగా ఆదివారం నుండి బుడ్డ శనగ విత్తన పంపిణీ కొరకు రిజిస్ట్రేషన్ మొదలుపెట్టాలని రైతు సేవా కేంద్ర సిబ్బందిని ఆదేశించారు. బుడ్డ శనగ విత్తనాలు కావలసిన రైతులు ఆధార్ మరియు భూమి పాస్ బుక్ జిరాక్స్ కాపీలను మరియు మొబైల్ ఫోన్ తీసుకుని సంబంధిత రైతు సేవా కేంద్రం లో సంప్రదించి బుడ్డ శనగ విత్తనాలు కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.ఈ సారి విత్తన పంపిణీ లో రైతులు తప్పనిసరిగా ఫోన్ పే ద్వారా మాత్రమే శనగ విత్తనాల కొరకు డబ్బులు చెల్లించవలసి ఉంటుంది అని తెలిపారు.బుడ్డ శెనగ విత్తనాల ధర క్వింటా 5850/- రూపాయలు ఒక బస్తా=20 కేజీలు 1 ఎకరా వరకు =2 బస్తాలు 2 ఎకరాల వరకు= 4 బస్తాలు 2 ఎకరాల పైన ఎంత భూమి ఉన్న 5 బస్తాలు వరకు ఇవ్వడం జరుగును అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎ ఇ ఓ గంగాధర రెడ్డి మరియు పెండ్లిమర్రి వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అమర వీరుడు పామూరు సుబ్బారెడ్డి కి ఘన నివాళి...



**కలసపాడు మేజర్‌న్యూస్ :** అమర వీరుడు పామూరు సుబ్బారెడ్డి కి ముదిరెడ్డిపల్లె గ్రామంలో శనివారం 11వ బెటాలియన్ ఎస్పీ కే ఆనంద్ రెడ్డి ఆదేశాల మేరకుఏపీఎస్పీ కడప 11 వ బెటాలియన్ పోలీసులు, కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. సుబ్బారెడ్డి 2000 సంవత్సరంలో అనంతపురం జిల్లాలో జరిగిన నక్సలైట్ల ఎదురు కాల్పుల్లో వీర మరణం చెందారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కడప ఏపీఎస్పీ బెటాలియన్ కి చెందిన ఇన్స్పెక్టర్ నాగరాజు హెడ్ కానిస్టేబుల్ ఆవుల రెడ్డి, సుబ్బారెడ్డిలు ముద్దిరెడ్డీపల్లె చేరుకుని సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనకు చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించి, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో అమర వీరుడు సుబ్బారెడ్డి భార్య రమణమ్మ టిడిపి నాయకుడు గాజులపల్లి రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఏపీ టెట్ నందు ఫీజు తగ్గించాలి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ టెట్ నందు ఫీజు తగ్గించాలని ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ గడ్డం రాజు ఒక ప్రకటనలో కోరారు. డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు టెట్ నోటిఫికేషన్ ను విడుదల చేశారని, ఈ టెట్ వ్రాసే అభ్యర్థులు ప్రతీ పేపర్ కి 1000 ల ఫీజు ను కేటాయించటం జరిగిందని, ఇది అధికంగా ఉందని వివరించారు. అందులో ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ప్రైవేట్ టీచర్లు అరకొర జీతాలతో, కుటుంబాలు భారంగా ఉన్నాయని, కాబట్టి ప్రభుత్వం ఒకసారి అలోచించి ఫీజు ను తగ్గించాలని కోరారు. అదే విధంగా ప్రతి పోటీ పరీక్షలలో , క్వాలిఫై పరిక్షలలో ఎస్సీ, ఎస్టీ, బిసి, దివ్యాంగ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుందని, అదే విధంగా ఓసి అభ్యర్థులకు 500 రూపాయలు గా ఫీజు నిర్ణంచాలన్నారు. అదేవిధంగా తప్పలను టెట్ అప్లికేషన్ లో ఉచితంగా సరిచేసుకొనే అవకాశం ప్రభుత్వం కల్పించాలని కోరారు.

# బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ. మోహన్ కుమార్ గౌడ్



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా శనివారం నాడు ఉదయం మోహన్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు చేపట్టారు.. బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం ఆయన మండలంలోని పొలతల పుణ్యక్షేత్రానికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రాక సందర్భంగా విధుల్లో చేరటం విధుల పై ఆయనకున్న అంకితభావం ఎలాంటిదో గమనార్హం. 2012 బ్యాచ్ కి చెందిన మోహన్ కుమార్ గౌడ్ స్వగ్రామం కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు. మా" సూర్య "దినపత్రిక విలేఖరి తో చరవాణిలో మాట్లాడుతూ, గ్రామాలలోని ప్రజలు ప్రశాంతంగా ఉం డాలని ఎలాంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, అలాగే , జూదం మట్కా లాంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకోవద్దని, ముఖ్యంగా యువత రాత్రి సమయంలో 11, 12 గంటల వరకు తిరగటం, సెల్ ఫోన్లతో గడపటం, ప్రధాన వీధుల్లో అక్కడక్కడ కూర్చోవడం ,, పెద్ద పెద్ద శబ్దాలతో బైక్ రైడింగ్ చేయటం చేస్తున్నారని తెలిసిందని ఇక వారు జాగ్రత్తగా ఉంటే బాగుంటుందని హెచ్చరించటం గమనార్హం..

# నేడు నెలనెలా సీమ సాహిత్యం

**పెండ్లిమర్రి, వై.వి.యు మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్ర 'నెల నెలా సీమ సాహిత్యం' కార్యక్రమం 148వ సదస్సును ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి పార్వతి పేర్కొన్నారు. ఈ సదస్సులో "ఆంధ్ర వాల్మీకి మందర వ్యాఖ్య - విశిష్టత" అనే అంశంపై "డాక్టర్ పోలుదాసు నరసింహారావు" ప్రసంగిస్తారన్నారు. సాహితీవేత్తలు, భాషాభిమానులు హాజరుకావాలని ఆమె కోరారు

## ఎక్సైజ్ సురక్షా యాప్ పై ప్రచార కార్యక్రమం ప్రారంభించిన మంత్రి ఆనం



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ అవగాహన కార్యక్రమంలో భాగంగా కడప జిల్లాలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కడప ఎం. జయరాజు గారు, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీ ఎస్. రవి కుమార్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కడప కృష్ణ కుమార్ పాల్గొన్నారు. తదనంతరం కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి చేతులమీదుగా పోస్టర్లను విడుదల చేశారు.డిప్యూటీ కమిషనర్ జయరాజు అనంతరం కొన్ని షాపులను పరిశీలించి, వినియోగదారులకు ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా ప్రభుత్వ సరఫరాలోని మద్యం నాణ్యతను ఎలా తనిఖీ చేయాలో వివరించారు.ఈ సందర్భంగా అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, నాణ్యమైన మద్యం వినియోగం కోసం ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌ను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.

# తక్కువ ధరకే ప్యూరిఫైడ్ నీళ్లు

### శుద్ధినీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### మోటార్స్ స్విచ్ ఆన్ చేసిన మాజీ పట్టణ అధ్యక్షుడు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరికి శుద్ధినిటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు, టిడిపి సీనియర్ నాయకుడుమద్దూరి వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని భాకరాపురం రాముని గుడి సమీపంలో వాటర్ ప్లాంట్ కు మోటార్స్ స్విచ్ ఆన్ చేసి సుద్ధి నీటినివిడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజలకు మంచి స్వచ్ఛమైన నీరునందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్మన్నారు. తక్కువ ధరకే ప్యూరిఫైడ్ నీళ్లు అందించడం జరుగు తుం దన్నారు.కార్యక్రమంలో కులశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

### వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల టౌన్ లో ఉన్నటువంటి ఇంటర్, డిగ్రీ, బీటెక్ కాలేజీల విద్యార్థులతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు మరియు విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి ల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

# వరి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి పంటను వ్యవసాయ పరిశోధన స్థానం ఊటుకూరు, కడప ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కే. సునీల్ కుమార్ ,కెవికె ప్రోగ్రాము కో ఆర్డినేటర్ డాక్టర్ అంకయ్య కుమార్ , శాస్త్రవేత్త యాస్మిన్ పరిశీలించారు. శనివారం మండల పరిధిలోని లోని ఇల్లూరు గ్రామం లో సాగుచేసిన వరి పంటని పరిశీలిస్తూ వర్షానికి పడిపోయిన వరికి మొలక రాకుండా లీటర్ నీటికి 5గ్రాముల ఉప్పును కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. నల్లగింజ, పాము పొడ తెగులు, పొట్టకుళ్ళు, మాగుడు తెగులు రాకుండా ప్రొపికానాజోలు 200 మిల్లి లీటర్స్ ఒక ఎకరానికి లేదా హేక్సకనాజోలు 400 మిల్లి లీటర్స్ ఒక ఎకరానికి పిచికారీ చేయాలని సూచించారు. ఈ వాతా వరణానికి దోమ పోటు ఉధృతి ఎక్కువగా వుంది. కాబట్టి దోమ నివారణకు పైమెట్రోజెన్ 120 గ్రాములు ఒక ఎకరానికి లేదా డైనేటేఫురోన్ 80 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి సుజన కుమారి , విఏఏ లు దేవనాథ్, గిరిధర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# భారతదేశంలో కుటుంబ వ్యవస్థ పదిలంగా ఉండాలి

## – రామాయణం, మహాభారతం ప్రతి ఒక్కరూ చదవాలి – జాతీయ ఉమెన్ రైట్స్ సభ్యురాలు సాయని విజయభారతి – విశ్రాంత అధ్యాపకురాలు ఇంద్ల భాగ్యలక్ష్మి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** భారతదేశంలో కుటుంబ వ్యవస్థ పదిలంగా ఉండాలని అందుకు ప్రతి ఒక్కరూ రామాయణం, మహాభారతం చదవాలని చదివి తమ పిల్లలకు బోధించాలని జాతీయ ఉమెన్ రైట్స్ సభ్యురాలు విజయభారతి, విశ్రాంత అధ్యాపకురాలు ఇంద్ల భాగ్యలక్ష్మి లు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలోని కొత్త రామాలయంలో సప్తశక్తి సంగం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ దేశము, ప్రపంచంలోని ప్రస్తుత పరిస్థితులు, సవాళ్లను పరిష్కరించడంలో మన బాధ్యతను సప్తశక్తి సంగం ద్వారా తెలుసుకున్న తర్వాత, రండి అందరం సంకల్పం చేద్దాం.గృహములో అగ్నిహోత్రం చేద్దాము, సాయంకాలము ఆవు నెయ్యితో దీపాలు వెలిగిద్దాము, తులసి మొక్కలు నాటుదాం. అతిథులు లేదా కుటుంబ సభ్యులకు చిన్న పాత్రలో అవసరమైనంత మాత్రమే నీళ్లు ఇద్దాము. అధిక దాహం వేస్తే రెండోసారి ఇవ్వవచ్చు. ఇంటి పెరడులోని భూమిలో, లేదా కుండీలలో పేడ లేదా సేంద్రియ ఎరువును వేసి, రోజు ఉపయోగించే కూరగాయలు, పూల మొక్కలు పెంచుదాం. వారంలో కనీసం ఒక్కసారి కుటుంబ సభ్యులతో కలిసి కూర్చొని భోజనం, భజన, సత్సంగము మరియు సంభాషణ చేద్దాం. అతిథులు లేదా పక్కవారిని చిన్నాన్న, మామ, వదిన, అక్కయ్య, చిన్నమ్మ, అమ్మ, మొదలైన సంబోధనను వయస్సును అనుసరించి ఉపయోగిద్దాం. అలాగే పిల్లల చేత కూడా అభ్యాసం చేయిద్దాం. జన్మదినము, వివాహము మొదలైన కార్యక్రమాలు భారతీయ సాంప్రదాయాన్ని అనుసరించి చేద్దాం. కుటుంబ సాంప్రదాయాలకు అనుగుణంగా భోజనము, వేషభూషలు, ఆహ్వాన పత్రికలు మన ఆచార వ్యవహారాలను స్వదేశీ పద్ధతిలోనే ఉంచుదాం. మన సాంస్కృతిక ఉత్సవాలను సినిమాల్లో చూపుతున్న విధంగా కాకుండా సాంప్రదాయమైన భారతీయ పద్ధతిలో చేసుకుందాం. ఇంటి వైద్యం నేర్చుకొని ఆచరిద్దాం. ఇంట్లో సేవలు చేస్తున్న (పనిమనుషులు) సేవకులు, సేవికలకు ఆరోగ్య పరీక్షలు చేయిద్దాం.సమాజంలోని అందరు బంధువులను. సోదరీమణులను వారి కులాన్ని, ఆర్థిక స్థాయిని అడగకుండా వారికి సమానమైన గౌరవాన్ని ఇద్దాం. భౌతిక వాదానికి దూరంగా ఉంటూ, సంయమనము, సదాచారము, పరిమితమైన వ్యయంతో కూడిన జీవనశైలిని ఆచరిద్దాం. ఆర్ ఓ ప్రక్రియద్వారా వచ్చిన మిగిలిన నీటిని ఒక పాత్రలో ఉంచి పాత్రలు తోమడానికి, బండి కడగడానికి, కల్లాపు(అలుకు) చల్లడానికి, తోటపని కోసం ఉపయోగిద్దాం. మూసి ఉంచిన బాటిల్స్ లో వచ్చే కూల్డ్రింక్స్ (చల్లటి పానియాలు) త్రాగకుండా ఇంట్లో తయారు చేసిన షరబత్ ని త్రాగుదాం. నల్లాలు(కుళాయిలు) కారకుండా, నీరు వృధాగా పారకుండా జాగ్రత్త వహిద్దాం. బజారు (మార్కెట్ కు వెళ్లే సమయంలో ఎల్లప్పుడూ గుడ్డ సంచిని వెంట ఉంచుకుందాం. ప్లాస్టిక్ ని ఉపయోగించి పారవేసే (డిస్పోజబుల్) వస్తువులను ఇంటికి తీసుకురాకుండా ఉందాం. వారంలో కనీసం ఒకరోజు లేదా రోజులో కొన్ని గంటలు మొబైల్ ఉపవాసాన్ని అంటే మొబైలు ఉపయోగించకుండా ఉండే మంచి ప్రయత్నం చేద్దాం. స్వదేశీ వస్తువులను మాత్రమే ఉపయోగిద్దాం. కుటుంబంలో విశేషంగా పండుగలు, ఉత్సవాలలో భారతీయ వంటకాలను చేసుకుందాం. మిగిలిన సరైన పద్ధతిలో పారవేయాలి. స్నానపుగదిలో(బాత్రూంలో) బాత్ టబ్, షవర్సు ఉపయోగించకుండా, నేరుగా నల్లా (కుళాయి) కింద కూర్చొని స్నానం






చేయకుండా, బకెట్ ఉపయోగించి స్నానం చేసినట్లయితే నీరు పొదుపు చేయబడుతుంది. కాబట్టి ఇదేవిధంగా చేద్దాం. ఇంట్లో టీవీ సౌండ్ సిస్టం, సార్వ జనిక కార్యక్రమాలు, లేదా కుటుంబ కార్యక్రమాలలో ధ్వనివర్ధక సాధనాలను ఉపయోగించే సమయంలో మధ్యమ స్థాయిలో ధ్వని ఉపయో గిద్దాం. ఇంటి గ్రంథాలయంలో మంచి పుస్తకాలను పెట్టుకుందాం, మంచి సాహిత్యాన్ని చదువుదాం. ఆధునిక ప్రసార మాధ్యమాలలో మన భాషను, మన లిపిని ఉపయోగిద్దాంభారతీయ స్వాభిమానాన్ని, గౌరవాన్ని పెంచే క్రియాకలాపాలు, ఉపలబ్ధి మరియు పరిశోధనలను ప్రచారము, ప్రసారము చేద్దాం. జాతీయ పండుగలను ఎల్లప్పుడూ ఉత్సాహంతో నిష్టతో జరుపుకుందాం. జాతీయ జెండా మరియు జాతీయ చిహ్నాలను గౌరవిద్దాం ఎవరికైనా అవసరమైనప్పుడు లేదా నియమిత సమయాలలో రక్తదానాన్ని చేద్దాం. కుటుంబ సభ్యులతో కలిసి తీర్థయాత్రలకు వెళ్లాం. స్థానికంగా నడిచే సేవా కార్యక్రమాలలో భాగస్వాములం అవుదాం. నీరు, విద్యుత్తు, స్వచ్ఛత, ఆస్తి పన్ను, వస్తువుల పన్ను, ఆదాయ పన్ను లేదా జిఎస్టి మొదలైనవి సమయానికి చెల్లించాలి. ఇది జాతి అభివృద్ధి కార్యానికి సహకారం అవుతుంది. వీటిని చెల్లించకపోయినట్లయితే మనము జాతి దొంగలం అవుతాం. మళ్ళీ మళ్ళీ అడిగే వరకు చివరి తేదీ వరకు నిరీక్షించవద్దు. సార్వజనికమైనవి, సామూహికమైన స్థలాలు, రోడ్లు, ఉద్యానవనాలు, దేవాలయాలు మొదలైన వాటిని శుభ్రంగా ఉంచడంలో మన యొక్క సహకారాన్ని తప్పకుండా చేయాలి. సీసీ టీవీ కెమెరాలు, చౌకీదారులు లేని చోట్ల కూడా మనం నియమాలను,వ్యవస్థలను పాటించే విధంగా మన స్వభావాన్ని మార్చుకోవాలి. సామాజిక మరియు ప్రభుత్వ వ్యవహారాలలో ఆర్థిక పారదర్శకత పాటించాలి. సామాజిక ప్రసారమాధ్యమాల (సోషల్ మీడియా) లో అప్రమాణికమైన విషయాలు, భ్రమింప చేసే సమాచారాన్ని తయారు చేయకుండా ఉందాం. వాటిని వ్యాపింప చేయకుండా ఉందాం. సామాజిక సంపత్తికి స్వయంగా నష్టం కలిగించవద్దు. ఇతరులు దుర్వినియోగం చేస్తున్నట్లయితే దాన్ని ఆపుదాం. ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం కొరకు ఓటు వేసే కర్తవ్యాన్ని తప్పకుండా పాటిద్దాం. సరైన ప్రజా ప్రతినిధులను ఎన్నుకుందాం.

# బ్యాటరీల దొంగ అరెస్టు

## -4 బ్యాటరీలు, కారు స్వాధీనం

## -వివరాలను వెల్లడించిన సీఐ విశ్వనాథ్ రెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఆగి ఉన్న వాహనాల నుంచి బ్యాటరీలను చోరీలకు పాల్పడుతున్న దొంగను అరెస్టు చేసినట్లు సీఐ విశ్వనాథరెడ్డి తెలిపారు. సీఐ విశ్వనాథరెడ్డి తెలిపిన విరాళం మేరకు ఎర్రగుంట్ల తోపాటు జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, దువ్వూరు పెదముడియం ముద్దనూరు తదితర ప్రాంతాలలో ఆపి ఉన్న వాహనాల బ్యాటరీలను చోరీ చేస్తున్న బుక్కే రవీంద్ర నాయక్ అనే వ్యక్తిని అరెస్టు అరెస్టు చేసినట్లు తెలిపారు. జమ్మలమడుగు మండల పరిధిలోని బొమ్మేపల్లి తండాకు చెందిన రవీంద్ర నాయక్ గత కొంతకాలంగా వాహనాలలోని బ్యాటరీలను చోరీ చేయడం జరుగుతోంది. ఈనెల 21వ తేదీ రాత్రి స్థానిక ప్రొద్దుటూరు బైపాస్ రోడ్డులో ఆపి ఉన్న లారీలోని రెండు బ్యాటరీలను చోరీ చేయడం జరిగింది. చిలమకూరు గ్రామానికి చెందిన ఫక్రు భాష అనే యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. శుక్రవారం సాయంత్రం పోట్లదుర్తి-ఆర్టిపిపి మార్గ మధ్యలో వాహనాలను తనిఖీ చేస్తుండగా రవీంద్ర నాయక్ పట్టుబడటం జరిగింది. అతని వద్ద నుంచి సుమారు రూ. 60 వేలు విలువచేసే నాలుగు బ్యాటరీలు రూ. 3 లక్షలు విలువ చేసే డిజైర్ కారు ను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. అరెస్టు కాబడిన రవీంద్ర నాయక్ తో పాటు మరో ఇద్దరు వ్యక్తులు ఈ దొంగతనాలలో భాగస్వాములుగా ఉన్నట్లు ఆయన వివరించారు. వాహనాల యజమానులు తమ వాహనాలను సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాలలో పార్కింగ్ చేసుకోవాలని లేదా వాహనాలకు కాపలాగా క్లీనర్లను ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సై నాగ మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

# 27న ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

## జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర్ నాయుడు

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఈ నెల 27 వ తేదీ సోమవారం జిల్లా వ్యాప్తంగా అధిక వర్షపాతం కురిసే అవకాశం ఉన్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కలెక్టరు కార్యాలయం లో నిర్వహించవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను రద్దు చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర్ నాయుడు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గుర్తించి వ్యయ ప్రయాసాలకు ఓర్చి జిల్లా కేంద్రం నకు సమస్యల పరిష్కారానికి రావద్దని వారు ప్రకటన లో తెలిపారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివోవి డాట్ ఇన్ వెబ్ సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ,అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డి ఆర్ ఓ విజ్ఞప్తి చేశారు.

# వైయస్‌ఆర్సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ






**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 28 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబోతున్న ప్రజా ఉద్యమం పోస్టర్లను శనివారం స్థానిక శేగిరెడ్డి కాటిరెడ్డి కళ్యాణ మండపంలో కడప జిల్లా వైయస్‌ఆర్సీపీ పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి , వైయస్‌ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, నియోజకవర్గ వైయస్‌ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని వైసీపీ శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పవర్ మెక్ ప్రాజెక్ట్స్ ప్రాంగణ ఎంపికలలో ఉద్యోగాలకు ఎంపికైన ఎస్సార్టీ విద్యార్థులు



**ప్రొద్దుటూరు,మేజర్‌న్యూస్ :** మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల నందు హైదరాబాద్ కు చెందిన ప్రముఖ సంస్థ పవర్ మెక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బీటెక్ ఫైనలియర్ సివిల్ బ్రాంచ్ విద్యార్థులకు గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజనీర్ ఉద్యోగాలకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఏ. జమాలుద్దీన్ సి.అశోక్, సి.చంద్ర, పి.శుభా అఖిల్, ఎం.మహమ్మద్ హనీఫ్, ఎం.ఎస్.సుల్తాన్ మొత్తం 6 మంది కి ఏడాదికి మూడు లక్షల వేతనంతో ఆఫర్ లెటర్లు పంపించారని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.వెంకటేశ్వర్ రెడ్డి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.ముస్తఫా,హెచ్ఓడిలు అభినందించారు.

# లైంగిక వేధింపులుపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పోలీస్ స్మారక వారోత్సవం సందర్భంగా, స్త్రీలు, బాలలను లైంగిక దుర్వినియోగం నుండి రక్షించడంలో విద్యార్థుల పాత్ర అనే అంశపై పులివెందుల మండల ఎంఈఓ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పులివెందుల మండల పరిధిలో గల ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులను పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద గల చిన్న సత్రం స్కూల్ నందుశుక్రవారం పులివెందుల కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసుల వారి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలను సృజనాత్మకంగా వ్యక్తపరిచారు. లైంగిక దుర్వినియోగం సమాజంలో ఎంతటి తీవ్రమైన సమస్య దాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంత ముఖ్యమో వారు తమ వ్యాసాల ద్వారా వివరించారని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సమాజంలో అవగాహన పెంచడంలో, బాధితులకు ధైర్యం చెప్పడంలో, ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు తక్షణమే పెద్దలకు లేదా పోలీసులకు తెలియజేయడంలో తమ పాత్ర ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ వ్యాసరచన పోటీ ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావం పెంపొందింది. మహిళలు, పిల్లల రక్షణలో ప్రతి పౌరుడూ భాగస్వామిగా ఉండాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించడం జరిగిందన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఒక మొక్కను పెంచాలి

### ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్




**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** ప్రతి విద్యార్థి తమ జీవితంలో ఒక మొక్కను పెంచే దృక్పథం అలవర్చుకోవాలని స్థానిక వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు కళాశాల కరస్పాండెంట్ డా. డి.ఎల్ రవీంద్ర రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.కె వలి నిర్వహణలో ఎన్ఎస్ఎస్ అధికారులు వెంకటరామిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ముడియం గురు స్వప్న ఆద్వర్యం లో వాలంటీర్లు చేత మూడవ రోజు జంగం రాజు పల్లె పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా మూడవరోజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంద దీని ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకునేటువంటి బాధ్యత విద్యార్థి దశ నుంచి అలవర్చుకోవాలని మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన తెలిపారు ప్రోగ్రాం ఆఫీసర్ గురు స్వప్న మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ సేవా దృక్పథంతో ఎన్ఎస్ఎస్ లో చేరి సమాజ అభివృద్ధిని కాంక్షిస్తూ సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థిని విద్యార్థులు సమాజానికి మంచి చేకూర్చేవారు అవ్వాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వీరలక్ష్మి ఉష విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కోనంపేటలో ఉచిత మెగా వైద్య శిబిరం



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి మండలం కోనంపేటలోని ధన్వి నారాయణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ శ్రీనివాస హాస్పిటల్ చైర్మన్, ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ బైన శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన కడపలో మీడియాతో మాట్లాడుతూ సామాజిక సేవా భావంతో జిల్లా వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కిడ్నీ వ్యాధులకు సంబంధించి తాను ఉచితంగా చూస్తానని తెలిపారు. అలాగే గుండె సంబంధిత వ్యాధులకు కార్డియాలజిస్ట్ డాక్టర్ అంపాబత్తిని గౌరి ఉచితంగా పరీక్షిస్తారన్నారు .ఎముకలు, కీళ్లకు సంబంధించి డినిమ్స్ వైద్యులు,ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ప్రసాద్ బాబు ఎలిగోటి పరీక్షిస్తారని తెలిపారు. కాన్పులు, స్త్రీ వ్యాధులకు సంబంధించి గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రావణి ఎలిగోటి చూస్తారన్నారు. ఈ శిబిరంలో బిపి,షుగర్,ఈసిజి, 2డి ఎకో,గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ ఉచితంగా చేస్తామన్నారు. అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. కిడ్నీ, గుండె, ఎముకలు,కీళ్లు, గర్భిణీ స్త్రీలు ఈ ఉచిత వైద్య శిబిరానికి తమ పాత రిపోర్టులను తీసుకురావాలన్నారు. ఈ సదవకాశాన్ని లక్కిరెడ్డిపల్లి పరిసర ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత అపాయింట్మెంట్ కొరకు 9505046850 అనే నెంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు

## మార్చ్ 16 నుంచి 10వ తరగతి పరీక్షలు



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ టెన్త్ పరీక్షలు వచ్చే ఏడాది మార్చి 16 నుంచి నిర్వహించాలని విద్యాశాఖ భావిస్తుంది ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది నవంబర్ ఒకటో తేదీ నుంచి నెల రోజులపాటు పేజీ చెల్లింపులకు అవకాశం కల్పించండి ఏడాది కొత్తగా హాల్ టికెట్లు వెనక క్యూఆర్ కోడ్ ఇవ్వనున్నారు దీన్ని స్కాన్ చేస్తే పరీక్ష కేంద్రం రూట్ మ్యాప్ రానుంది అటు చదువులో వెనుకబడిన విద్యార్థినుల కోసం వందరోజుల ప్రణాళికను డిసెంబర్ నుంచి అమలు చేయనున్నారు

## ప్రాణాలు కోల్పోయిన వారికి కోటి రూపాయలు ఎక్స్గ్రేసియా ఇవ్వాలి

### కర్నూలు బస్సు ప్రమాదంపై దిబ్బంతి - దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, మరణించిన వారికి కోటి రూపా యలు ప్రభుత్వం ఎక్స్గ్రా గెస్సింగ్ ఇవ్వాలని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లా డుతూ హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు శుక్రవారం వేకువజామున కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద ప్రమాదానికి గురై, అగ్నికీలల్లో చిక్కుకుపోవడం అత్యంత విషాదకరమన్నారు. ఈ దుర్ఘటనలో పలువురు ప్రయాణికులు మరణించడం తీవ్రంగా కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భయంకరమైన ప్రమాదంలో ప్రాణాలు కోల్పో యిన వారి కుటుంబ సభ్యులకు దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే, గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులు త్వరగా కోలు కోవా లని, సాధారణ జీవితాన్ని తిరిగి ప్రారంభించాలని ఆయన ఆకాం క్షించారు. గాయపడిన వారికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. క్షతగా త్రులకు ప్రభుత్వం సొంత ఖర్చులతో పూర్తి ఉచిత వైద్యం అందించాలన్నారు.

## మైనర్ విద్యార్థినీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి.




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకి విద్యాబుద్ధులు నేర్పించాల్సినటువంటి ఉపాధ్యాయుడే అసభ్య కరంగా విద్యార్థులపై ప్రవర్తించడం సిగ్గుచేటని అదేవిధంగా రాధాకృష్ణ అనే ఉపాధ్యాయుడు మనవడు,మనమరాలు ఉండేటువంటి వయసులో ఐదవ తరగతి చదువుతున్న మైనర్ అమ్మాయిల పైన అసభ్య కరంగా ప్రవర్తించడం సమాజం తలదించుకునే విధంగా జరగిన పరిణా మమని, ఉపాధ్యాయునిపై గతంలో కూడా ఈ విధంగానే ప్రవర్తించడంపై విద్యార్థులు విద్యాశాఖ అధికారుల దృష్టికి కూడా తీసుకు వెళ్లడం జరిగింది. అయినా కూడా మార్పు లేదు. ఈరోజు ఈ మధ్యకాలంలోనే కూడా ఉపాధ్యాయుడు విద్యార్థినిలపై అసభ్యకరంగా ప్రవర్తించడంతో విద్యార్థినీలు వారు ఉంటున్న వసతి గృహంలో ఉన్నటువంటి వార్డెన్ గారికి చెప్పడంతో విషయం వెలుగులోకి రావడం జరిగింది అధికారుల దృష్టికి కూడా తీసుకు వెళ్ళడం జరిగింది కావున జిల్లా విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు వెంటనే స్పందించి రాధాకృష్ణ ఉపాధ్యాయుని పై విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని చెప్పి వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మోహన్, నగర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీపై ఇంటింటి సర్వే

## డ్వామా పథక సంచాలకులు ఆదిశేషారెడ్డి

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2026-27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనులను గుర్తించడానికి ప్లానింగ్ ప్రాసెస్ 2026-27 లో భాగంగా జిల్లాలోని అన్ని 35 గ్రామీణ మండలాలలో 2025 అక్టోబర్ 27 నుండి నవంబర్ 1 వరకు ఉపాధి హామీ సిబ్బంది ద్వారా ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డ్వామా పథక సంచాలకులు ఆదిశేషారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లు, ఈసీ లు, ప్లాంటేషన్ సూపర్ వైజర్లు, జేఈ లు, టిఏ లు, బిఎఫ్ టీ లు, ఇతర సిబ్బంది పాల్గొని, ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతి ఇంటిని సందర్శించి క్రింది అంశాలపై, పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి, పనుల గుర్తింపు కొరకు వివరాలు సేకరిస్తారన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా అందించబడే హార్టికల్చర్ ప్లాంటేషన్ పనుల వివరాలను రైతులకు వివరిస్తూ పాంప్లెట్ పంపిణీ పంచడం జరుగుతుంది. రైతుల భూముల వివరాలు, వారు ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలు, మరియు ఉపాధి హామీ 100 శాతం ఉచితంగా ఇస్తున్న 27 రకాల పండ్ల, పూల, కలపనిచ్చే మొక్కలను నాటుకోవడానికి ఆసక్తి చూపే సన్న చిన్నకారు రైతుల వివరాలు సేకరణ. ప్రస్తుతం ఇంటి ఆవరణలో మురుగు కాలువలు లేని వారికి ప్రతి ఇంటికి సోక్ పిట్, కంపోస్ట్ పిట్ అవసరాన్ని గురించి వివరించి, వారు సోక్ పిట్, కంపోస్ట్ పిట్ చేసుకొనేలా ప్రోత్సహించడం. ఉపాధి హామీ ద్వారా చేసుకొనే ఈ పనులు చేసుకొనే వారి వివరాలు సేకరించి వారికి ఆ పనులు చేసుకోవడానికి ఉపాధి హామీ ద్వారా ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుంది. కావున, ఈ నెల 27 నుండి నవంబర్ 1 వరకు ఉపాధి హామీ సిబ్బంది ప్రతి గ్రామంలో అందుబాటులో ఉంటారు. ప్రజలు ఈ అవకాశం వినియోగించుకొనేలా సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరే విధంగా జిల్లా స్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి తెలిపారు.

## మద్యం ప్రియులు క్యూ ఆర్ కోడ్ చూసి కొనుగోలు చేయాలి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: మద్యం ప్రియులు క్యూ ఆర్ కోడ్ చూసి కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కల్తీ మద్యం ఘటన నేపథ్యంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఈ క్యూ ఆర్ కోడ్ సిస్టం తెచ్చిందని, దీని ద్వారా నకిలీ మద్యాన్ని అరికట్టవచ్చని, నకిలీ మద్యం తేలితే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ గత ప్రభుత్వంలో జే బ్రాండ్స్ ద్వారా ఎంతోమంది మరణించినా లెక్క చేయలేదని, ప్రస్తుతం వారి మనుష్యులు ఈ పని చేస్తున్న ప్రభుత్వానికి ఆపాదించడం సరికాదని తెలిపారు. నకిలీ మద్యం గురించి మాట్లాడే నైతికత వైసీపీ వారికి లేదన్నారు. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఈ నకిలీ మద్యం బాటిల్స్ చూపి, అవగాహన ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, టౌన్ బ్యాంకు ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు ఈ.వి. సుధాకర్ రెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన నరసింహుని కార్తీకమాసం మాసం పూజా కార్యక్రమం..!



బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు కార్తీకమాసం స్వామి అమ్మవారికి వైభవంగా అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది,తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక వెండి ఆభరణాలతో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు, వీడియో కాల్ ధ్వారా పలువురు,ప్రముఖులు సినిమా యాక్టర్ లు వీడియో కాల్ ధ్వారా దర్శించుకున్నారు తదుపరి వచ్చిన భక్తులు మాట్లాడుతూ ఆలయంలో స్వామి వారి మూల విరాట్ అలంకరణ చాలా కన్నులకు కనువిందుగా ఉంది అని స్వామి, అమ్మ వారిని చూస్తూ ఉంటే వారు మా సమస్యలను అడిగి మా సమస్యకు వారు పరిష్కారం తెలిపినట్లుగా మా మనసుకు భావం కలుగుతూ ఉంటుందని వచ్చిన భక్తులు తెలిపారు,తదుపరి అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు వల్లేర వారి పల్లె గ్రామానికి గుర్రంపాటి. వెంకట్ రెడ్డి ధర్మపత్ని లక్ష్మిదేవి వీరి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## చెర్లోపల్లెలో నీటి కష్టాలతో ప్రజలకు ఇక్కట్లు

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: చింతకొమ్మదిన్నె మండలం చెర్లోపల్లె గ్రామంలో గత మూడు రోజులుగా త్రాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్థుల సమాచారం ప్రకారం నీళ్లు రాకపోవడానికి కారణం పైపులు పగిలిపోవడమేనని ఈ విషయాన్ని అధికారులు పరిశీలిస్తేనే సమస్య పరిష్కారం అవుతుందని నీళ్లు వదిలే ప్లంబర్లు తెలిపారు.గత మూడు రోజులుగా నీళ్లు లేనందున త్రాగడానికి మరియు దినసరి కార్యక్రమాలకు ఇబ్బందిగా ఉండటంతో గ్రామస్థులు ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు వాపోతున్నారు. వర్షాకాలంలో కరెంటు కోతలతో పాటు నీటి ఇబ్బందులతో ప్రజలను మరిన్ని కష్టాల్లో పడేశాయని ఆవేదన పడుతున్నారు. మా సమస్యలను పట్టించుకునే అధికారులు లేరు” అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగా పగిలిన పైపులను మరమ్మత్తు చేయించి సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నారు.

## సన్నకారు రైతులకు వరంగా ఉపాధి హామీ పథకం : ఏపీవో గంగరాజు

లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని చిన్న, సన్నకారు రైతులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం గొప్ప అవకాశాన్ని అందిస్తోంది. పండ్ల తోటలు ఏర్పాటు చేసుకోవడానికి కావలసిన భూమి సిద్ధం, మొక్కలు, ఎరువులు, నీటి సదుపాయం వంటి అన్ని సౌకర్యాలు పూర్తిగా ఉచితంగా అందిస్తోందని ఏపీవో గంగరాజు తెలిపారు. దారిద్ర రేఖకు దిగువన జీవిస్తున్న, ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. ఈ పథకం కింద 27 రకాల పండ్ల పంటలను సాగు చేసుకునే అవకాశం కల్పించబడుతోందన్నారు. అర్హుల గుర్తింపుకు సోమవారం నుండి ప్రత్యేక సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు.

# అకాల వర్షం రైతుల పాలిట శాపం

చింతకొమ్మదిన్నె మండలంలో నెలకొరిగిన వరి పంట
పట్టించుకోని అధికారులు
పొంచి ఉన్న మరో ముప్పు
ఆందోళన లో రైతులు.
ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: చింతకొమ్మదిన్నె మండలంలోని ఇప్పెంట గ్రామపంచాయతీ అగ్రహారం గ్రామానికి చెందిన లక్ష్మి నారాయణ అనే రైతు తన రెండు ఎకరాల పొలానికి వర్షాలు సరిగా పడతాయో లేదో అని ఇటీవల రూ. 2 లక్షలు ఖర్చుపెట్టి బోరు వేయించాడు ఈ బోరు సాయంతో రెండు ఎకరాల భూమిలో వరి పంట వేశాడు. పంట సాగు చేసిన ఆయన, దానికి సుమారు రూ.70,000 వరకు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. పంట పుష్కలంగా దిగుబడి ఇస్తుందని, దాదాపు రూ.1,50,000 వరకు ఆదాయం వస్తుందని దాని వలన భూమి కోసం ఖర్చు పెట్టిన అప్పు కొంత మేరకు తీర్చవచ్చు అని ఆశించగా, అకాల వర్షం కారణంగా ఒక ఎకరం వరి పంట పూర్తిగా నేలమట్టమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వర్షాల కారణంగా దాదాపు రూ.70,000 నష్టం వాటిల్లిందని, ప్రస్తుతం మిగిలిన పంటతో పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాకపోవచ్చని లక్ష్మీనారాయణ తెలిపారు. అంతేకాకుండా ఇంత పెద్ద నష్టం జరిగినా సచివాలయ సిబ్బంది గానీ, మండల వ్యవసాయ అధికారులు గానీ రైతులను పట్టించుకోలేదని ఆయన వాపోయారు. అధికారులు చూసినా “మాకు ఏమి తెలియదు” అన్నట్టు వెళ్లిపోవడం విచారకరమని పేర్కొన్నారు. మండలంలో పలువురు రైతులు కూడా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా వరి, చామంతి, అరటి వంటి పంటలు విస్తృతంగా దెబ్బతిన్నాయి. కానీ అధికారులు స్పందించకపోవడం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.”రైతే రాజు, దేశానికి అన్నం పెట్టేది రైతు” అటువంటి రైతును అన్ని విధాల ఆదుకుంటాం ఆపన్న హస్తం అందిస్తామని ప్రభుత్వం చెప్పినా, ఆచరణలో రైతు సమస్యలు పట్టించుకోవడంలేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## భూ ఆక్రమణలు వెలుగులోకి తెప్పిస్తాం - ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్

### భూమిలేని ప్రతి పేదవాడికి అసైన్మెంట్ ద్వారా పట్టా ఇప్పించడమే నా లక్ష్యం

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: బ్రహ్మంగారి మఠం మండలంలో విచ్చలవిడిగా బోగస్ ఆన్లైన్లో జరిగాయి. మండల అభివృద్ధి కార్యాలయంలో రెవిన్యూ అధికారులతో సమావేశంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలంలో భూములు లేనిటువంటి పేదవారు చాలామంది ఉన్నారు అన్నారు. గతంలో రెవెన్యూ కార్యాలయంలో పనిచేసిన కొందరు అధికారులు డబ్బులు తీసుకొని విచ్చలవిడిగా భోగస్ ఆన్లైన్లు చేయడం జరిగిందన్నారు. బోగస్ ఆన్లైన్‌లు, భూ కబ్జాదారుల నుండి భూములను పేదలకు పంచాలని ఆలోచనతో అసెంబ్లీ సమావేశంలో ప్రజాప్రతినిధుల దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగినది అన్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో కలెక్టర్ గారు స్పందించి మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను ఏర్పాటు చేయడం జరిగినది అన్నారు.స్పెషల్ అధికారికి విఆర్వోలు సహకరించకపోవడంతో భూ కబ్జాలను వెలికి తీయడం లో నిర్లక్ష్యం జరిగిందన్నారు. ఒక నెలలో భూ కబ్జాలు, బోగస్ ఆన్లైన్ లో వెలికి తీసేందుకు కోసం రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. కొందరు నాకు దృష్టికి తెచ్చినటువంటి వివరాల మేరకు 2450 మంది బోగస్ ఆన్లైన్లో ద్వారా భూములను ఎక్కించుకోవడం జరిగినది. 4890 ఎకరాలు బోగస్ ఆన్లైన్లో జరిగినట్లుగా నా దృష్టికి రావడం జరిగిందన్నారు. నా దృష్టికి వచ్చిన వివరాలే ఇలా ఉంటే అధికారులు నిక్కచ్చితగా సర్వే చేసి విచారణ చేసినట్టయితే వేల ఎకరాల ప్రభుత్వ భూమి భూ కబ్జాదారుల నుండి ప్రభుత్వం తీసుకొని భూమిలేని పేదలకు పంచడానికి అవకాశం ఉంటుందన్నారు. కొందరు వ్యక్తులు తాహసిల్దారు సంతకాలనే ఫోర్జరీ చేసి డీకేటి పట్టాలు పాస్ పుస్తకాలు సృష్టించి విచ్చలవిడిగా ఆన్లైన్ చేసినట్లుగా తెలిసిందన్నారు.అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్డీవో కి తెలిపారు. తక్షణమే రెవెన్యూ అధికారులు నెల రోజుల్లోపు కమిటీలుగా ఏర్పాటు చేసుకొని భూ ఆక్రమణలను వెలికి తీసి రిపోర్టు సిద్ధం చేయాలని అధికారులకు తెలిపారు. ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా భూ ఆక్రమణలు వెలికి తీయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎవరైనా బెదిరింపులకు పాల్పడిన వెంటనే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, బ్రహ్మంగారిమఠం తాహసిల్దారు కార్తీక్, స్పెషల్ ఆఫీసర్ శిరీష, ఎంపీడీవో రామచంద్రారెడ్డి, వీఆర్వోలు, సర్వేర్లు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సొసైటీ ఛైర్మన్ సాంబ శివ రెడ్డి, టిడిపి నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి, పోలిరెడ్డి, టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున్ రెడ్డి, పూజ శివయ్య, మేకల సుధాకర్ ,తదితర నాయకులు పాల్గొన్నారు.

# పుష్పగిరి అభివృద్ధికి మంత్రి ఆనం హామీ

వల్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చారిత్రక పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో శనివారం పర్యటించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం మంత్రి ఆలయ అభివృద్ధి, పర్యాటక వసతులపై సమీక్ష నిర్వహించారు, ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిలు పుష్పగిరి అభివృద్ధి అవసరాలను మంత్రికి వివరించారు, భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి మంత్రికి, ఫుట్ బ్రిడ్జి, మహిళలకు బట్టలు మార్చుకునే గదులు, మల విసర్జన కొరకు బాత్రూములు, పర్యాటక వసతులు, భక్తుల సౌకర్యాల విస్తరణకు సౌకర్యాల గురించి వివరించారు, పుష్పగిరి పుణ్యక్షేత్రం భారతదేశ చరిత్రలో విశిష్ట స్థానం కలిగినది, ఆది శంకరాచార్యులు స్వయంగా ఇక్కడ పర్యటించి శ్రీచక్రాన్ని ప్రతిష్ఠించినట్లు శాసనాలు చెబుతున్నాయి, గ్రామంలో కింద ఉన్న శివపార్వతుల పూజ అనంతరం కొండపై ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామిని దర్శించుకోవాలనే సంప్రదాయం ఉంది, ఐదు నదుల సంగమంతో పుష్పగిరి రెండవ దక్షిణకాశిగా ఖ్యాతి పొందింది, ఇక్కడ ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు, కార్తీక దీపోత్సవం, తదితర వైభవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు,ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా మారే అవకాశాలు అపారంగా ఉన్నాయని వివరించారు, మంత్రికి ఈ సందర్భంగా దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ ఆజాద్ చంద్రశేఖర్, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున, ఈవో శ్రీనివాసులు పుష్పగిరి చరిత్ర, ప్రస్తుత పరిస్థితులు, అభివృద్ధి అవసరాలపై వివరించారు, ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చరవాణి ద్వారా ఆర్కియాలజీ కమిషనర్‌తో చర్చించరు, ఆర్కియాలజీ–టూరిజం శాఖలు కలిసి పుష్పగిరి అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు, గతంలో టూరిజం కింద మంజూరైన ప్రతిపాదనలను మళ్లీ ఆమోదం ఇచ్చేలా పంపిస్తానని హామీ ఇచ్చారు, పుష్పగిరిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య



రెడ్డి ఆకాంక్షపై మంత్రి సానుకూలంగా స్పందించారు, ఈ చారిత్రక పుణ్యక్షేత్ర అభివృద్ధి ద్వారా కడప జిల్లా ప్రజల ఎన్నాళ్ళగా ఉన్న కోరిక నెరవేరనుంది, ఈ అభివృద్ధి ద్వారా జిల్లాలో పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో పర్యాటక ప్లేసు బాగుంటుందని ఆహ్లాదకరమైన ఈ ప్లేస్ లో ఎంతో చక్కగా ఉంటుందని వల్లూరు మండలంలోని పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో అభివృద్ధికి అడుగులు పడినట్లేనని ప్రజల్లో విశ్వాసం, చివరిలో పుష్పగిరిలో పుత్తా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిలతో కలిసి చెట్టు నాటిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, తాసిల్దార్ శ్రీవాణి, ఎంపీడీవో రఘురాం, యు పి ఆర్ డి శ్రీధర్, ఆర్డబ్ల్యూఎస్ మండల అధికారులు, నిమ్మకాయల రమణారెడ్డి, శంకర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్, నాగ సుబ్బారెడ్డి, హరికృష్ణ, వెంకటసుబ్బయ్య, కృష్ణయ్య, దూళి రవి, మదన్ మోహన్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, ఓబుల్ రెడ్డి, జై సుబ్బారెడ్డి, చిట్టిబాబు, సురేష్, ఆకుల శ్రీనివాసులు, ఆకుల వెంకటసుబ్బయ్య, రాఘవ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఎం.బీ.ఏ. విద్యార్థులకు వీసీ ప్రశంసలు



పెండ్లిమర్రి, వై.వి.యు, మేజర్‌న్యూస్ : కడప కె.ఎస్.ఆర్.ఎమ్.. ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన నేషనల్ మేనేజ్‌మెంట్ మీట్ 'ఎక్సెల్సియర్-2025'లో రాణించిన విద్యార్థులను వైవియూ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అభినందించారు. 'ఎక్సెల్సియర్-2025'లో ఫైనాన్స్ ఈవెంట్, హెచ్.ఆర్. ఈవెంట్ ఈ రెండింటిలోనూ 3వ, బహుమతిని గెలుచుకున్నారు. ఫైనాన్స్ ఈవెంట్ విజేతలు సుజిత, దివ్య, భాగ్యలక్ష్మి, హెచ్ ఆర్ ఈవెంట్ విజేతలుగా నిలిచిన రమేష్, అల్లింబి, మహీర్ అలీ లను వీసీ ఆచార్య రాజశేఖర్, రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ ప్రశంసించారు. ఈవెంట్లో 40 మంది భాగస్వామ్యం వహించగా రెండు ఈవెంట్లలో మూడో బహుమతికి ఎంపికయ్యారని ఎంబీఏ విభాగాధిపతి డా.సరిత వీసీ దృష్టికి తెచ్చారు. భవిష్యత్తులోనూ ఇదే పంథాలో విద్యార్థులను ప్రోత్సహించాలని ఎంబీఏ విభాగాధిపతికి వీ.సీ. సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా కలసపాడు పురాతన బ్రిడ్జి

## పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు

కలసపాడు మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కలసపాడు సగిలేరు పురాతన బ్రిడ్జి మీదుగా వాహనాలు రాకపోకలు కష్టతరంగా ఉన్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కడప, ప్రకాశం జిల్లాల సరిహద్దులలో బద్వేల్ నియోజకవర్గం లోని కలసపాడు నుండి గిద్దలూరు వెళ్లే ప్రధాన రహదారి పై ఉన్న పురాతన బ్రిడ్జి నిర్మాణం చెప్పి చాలా ఏళ్లు దాటినందున సదరు బ్రిడ్జిపై రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలసపాడు బస్టాండ్ కు సమీపంలో ఉన్న బ్రిడ్జి పైన వేసిన తారు రోడ్డు గుంతలు పడి ప్రయాణానికి ఇబ్బందులు ఏర్పడే విధంగా ఉండటంతో వాహనదారులు పలు ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రయాణికులు వాహనదారులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితులను ఉన్నట్లు పలువురు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లేందుకు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. సదరు బ్రిడ్జి నిర్మించి నప్పటి నుండి కొన్నిసార్లు మరమ్మతులు చేపట్టినప్పటికీ ఈ రహదారిలో కడప జిల్లాలోని బద్వేలు మైదుకూరు పోరుమామిళ్ల కడప తిరుపతి బెంగళూరు హైదరాబాదు విజయవాడ నంద్యాల కర్నూల్ తదితర ప్రాంతాల నుండి కలసపాడు మీదుగా రాకపోకలు జరుగుతుండేవి ఇటీవల కురిసిన వర్షాలకు బ్రిడ్జిపై ఉన్న రోడ్డు గుంతల వలయాలతో ఉండటంతో వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటూ కొన్నిసార్లు ఎదురెదురు వస్తున్న వాహనాలు ఢీకొని ప్రమాదాలకు గురైన సందర్భాలు అనేకములు ఉన్నాయని పలువురు పేర్కొంటున్నారు.



పలుసార్లు ప్రభుత్వ యంత్రాంగము దృష్టికి తీసుకువచ్చారు. కానీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు వాహనాలలో వెళ్లేందుకు బ్రిడ్జి పైన ఉన్న గుంతల్లో నీరు నిల్వ ఉంటుంది అందువల్ల ప్రయాణికులు వాహనదారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని కలసపాడు బ్రిడ్జి పైన మరమ్మతులు చేపట్టి బ్రిడ్జి పైన పనులు వెంటనే చేపట్టాలని ప్రయాణికులు వాహనదారులు ప్రజలు అధికారులను కోరుతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు వెంటనే చర్యలు తీసుకొని కలసపాడు లోని బ్రిడ్జి పై గుంతలను పూడ్చి రోడ్డును నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ప్రయాణికులు కోరుచున్నారు.

## నేటి నుంచి శనగ విత్తనాలకు రిజిస్ట్రేషన్

### పులివెందుల వ్యవసాయ డివిజన్‌కు సబ్సిడీలో 4000 క్వింటాలు మంజూరు
### సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్: 2025 రబీ సీజన్ కు సంబంధించి పులివెందుల వ్యవసాయ డివిజన్లోని ఐదు మండలాలకు సబ్సిడీలో 4వేల క్వింటాళ్లు బుడ్డ సెనగలు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది అందులో భాగంగా లింగాల మండలం కు 1100 క్వింటాళ్లు మరియు పులివెందుల మండలానికి 500 క్వింటాళ్లు మరియు వేముల మండలానికి 1400 క్వింటాలు అదేవిధంగా వేంపల్లి మండలానికి 1000 క్వింటాళ్లు మొత్తంగా 4000 క్వింటాలను సబ్సిడీకి కేటాయించడం జరిగింది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చేయడం జరిగింది. అదేవిధంగా నేటి నుంచి మూడు రోజులు పాటు అనగా మంగళవారం సాయంత్రం వరకు ఆయా మండలంలోని రైతు సేవా కేంద్రాలలో కావలసిన రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖ ఏడి ప్రభాకర్ రెడ్డి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఒక కిలో రేటు సబ్సిడీ పోను 58.50 పైసలుగా నిర్ణయించడం జరిగింది ఒక రైతుకు గరిష్టంగా 100 కేజీలు సబ్సిడీలో ఇవ్వడం జరుగుతుందని కావాల్సిన రైతులు ఆయా రైతు సేవ కేంద్రాల సిబ్బందిని కలిసి బుడ్డ శనగలు రైతులు క్యూఆర్ కోడ్ ద్వారా ఆన్లైన్ నగదు చెల్లించి సబ్సిడీలో విత్తనాలు పొందవలసిందిగా రైతులకు సూచించారు. మూడు రోజుల రిజిస్ట్రేషన్ కార్యక్రమం ముగిసిన తర్వాత వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులందరికీ స్థానికంగా రైతు సేవ కేంద్రాల ద్వారా విత్తన పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పులివెందుల డివిజన్ లోని రైతులు అందరికీ వ్యవసాయ శాఖ ఏడి ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.

# వరిలో మొలకలు రాకుండా ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలి

## వ్యవసాయ శాస్త్రవేత్త సునీల్ కుమార్ - మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి

కమలాపురం, మేజర్‌న్యూస్ : అధిక వర్షాల వలన దెబ్బతిన్న వరి పంటలో మొలకలు రాకుండా ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలని ఊటుకూరు వ్యవసాయ పరిశోధన కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త సునీల్ కుమార్ తెలిపారు శనివారం కమలాపురం మండలంలో, అధిక వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటలను ఊటుకూరు వ్యవసాయ పరిశోధనా స్థానం, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సీనియర్ సైంటిస్ట్, కే అంకయ్య ప్రాజెక్టు కోఆర్డినేటర్, యాస్మిన్ తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షాల వలన పలు రకాల పంటలు నీట మునగాయని కొన్ని ప్రాంతాలలో వరి పంట కోత దశలో ఉండి పూర్తిగా నేలమట్టం అయిందని వారు తెలిపారు. నేలమట్టమైన వరి పంటలో మొలకలు రాకుండా ఉప్పు ద్రవ నాని పిచికారి చేస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు అదేవిధంగా సాయిల్ సైంటిస్ట్ పై రైతులకు వివరించమన్నారు. అధిక వర్షాల కారణంగా పొలాలలో నిలువ ఉన్న వర్షపు నీటిని తీసివేయాలని తెలిపారు. సెప్టెంబర్ మాసంలో విత్తుకున్న మినుము పంటను పరిశీలించి అధిక వర్షాలకు తెగుళ్లు ఆశించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు వివరించామన్నారు రైతులు తమ పొలంలో , అసిఫేట్ ఒక ఎకరాకి 300 గ్రాములు మరియు సాఫ్ లేదా హెక్సాకనజోలు 400 గ్రాములు వీటితోపాటు 19:9:19 ఎకరాకు ఒక కేజీ చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. వరిలో గింజ రంగు మారకుండా ఉండడానికి మరియు ఆకు మచ్చ తెగులు లేదా పాము పొడ తెగులు నివారణకు ప్రొపికెనజోల్



200 %ఎశ్రీ% మరియు 13 0 45 ఒక కేజీ ఒక ఎకరా చొప్పున పిచికారి చేసుకోవాలని తెలిపారు. మినుము శనగ సాగు చేసే రైతులు తప్పనిసరిగా విత్తనశుద్ధిని పాటించాలని తెలిపారు. టేబుకెనజోల్ ల్ 1గ్రాము ఒక కేజీ విత్తనానికి లేదా విటావాక్స్ పవర్ 1.5 గ్రాములు ఒక కేజీ విత్తనానికి కలిపి విత్తన శుద్ధిని 24-48 గంటల ముందు పట్టించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి , గ్రామ సహాయ వ్యవసాయ సహాయకుడు సునీల్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

## హ్యాట్సాఫ్ .. ఎస్.ఐ. సార్



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : కడప టూ టౌన్ పరిధిలో ఇంట్లో గొడవపడి ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని ట్రాఫిక్ ఎస్.ఐ సకాలంలో అంబులెన్సు తెప్పించి హాస్పిటల్‌కు తరలించడంతో ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే. శుక్రవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో నైట్ రౌండ్స్ విధుల్లో ఉన్న ట్రాఫిక్ ఎస్.ఐ జయరాముడు టూ టౌన్ పరిధిలో వెళుతున్న దారిలో జియారా ఫంక్షన్ హాల్ సమీపంలోని ఓ ఇంట్లో పీరుల్లా (29) అనే వ్యక్తి మద్యం సేవించిన మైకంలో ఇంట్లో వారితో గొడవపడి సన్ స్క్రీన్ లోషన్, కొబ్బరినూనె తాగేశాడు. ఆపై ఇంట్లోని అద్దాన్ని చేతులతో పగులగొట్టడంతో చేతికి తీవ్ర గాయాలయ్యాయి. ఇంట్లో వారు చికిత్స కోసం అంబులెన్సు కోసం రోడ్డుపై ఉండడాన్ని గమనించిన ఎస్.ఐ జయరాముడు కు విషయాన్ని తెలపడంతో వెంటనే 108 కు ఫోన్ చేసి అంబులెన్సు తెప్పించి రిమ్స్ హాస్పిటల్ కు తరలించే ఏర్పాటు చేశారు. సకాలంలో వైద్య చికిత్స అందించేందుకు సహకరించిన ఎస్.ఐ కు బాధితుడి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బస్సు ప్రమాదం సంఘటన చాలా బాధాకరం

### హ్యూమన్ రైట్స్ ఏపీ జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు, జిల్లా కన్వీనర్ డాక్టర్ బి.సుజిత్ కుమార్.




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: కర్నూల్ జిల్లా కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద శుక్రవారం తెల్లవారు జామున హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ బస్సు ఘోర రోడ్డు ప్రమాదంలో దాదాపు 19 మంది మరణించడం చాలా బాధాకరమైన విషయం అని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి చనిపోయిన వారికి ప్రభుత్వం మరియు బస్సు యజమాన్యం నష్టపరిహారం చెల్లించాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ముత్యాల ప్రసాద్ రావు. కడప జిల్లా కన్వీనర్ డాక్టర్ బి సుజిత్ కుమార్ కోరారు. ప్రైవేటు బస్సులు స్లీపర్ పేరు చెప్పి బస్సు లోపల రకరకాల డిజైన్లు చేయకూడదన్నారు. ప్రభుత్వం స్లీపర్ బస్సులను పూర్తిగా రద్దు పరచి ఆర్టీసీ బస్సులు మెరుగైన సౌకర్యాలతో నడిపించాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి బస్సులో ఎమర్జెన్సీ డోర్స్ 3 వైపుల ఏర్పాటు చేయాలి అన్నారు. చనిపోయిన ప్రతి కుటుంబానికి కోటి రూపాయలు. చొప్పున ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి అన్నారు. అలాగే హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారికి 20లక్షల రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బండి ఓబులేసు. హ్యూమన్ రైట్స్ సభ్యులు గంప శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నేటి నుండి శనగ విత్తనాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

### మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి

కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం మండలంలో రబి సీజన్ శనగ విత్తనాల పంపిణీకి ఆదివారం నుండి మంగళవారం వరకు రిజిస్ట్రేషన్లు ఆయా పరిధిలోని రైతుసేవ కేంద్రాలలో జరుగుతాయని మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి తెలిపారు శనివారం తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని రైతులు శనిగ విత్తనాల పంపిణీకి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆదివారం ప్రారంభమవుతుందని రైతులు శనగ విత్తనాలు కావాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు మండలానికి 2600 క్వింటాళ్ల శనగ విత్తనాలు మంజూరైనాయని తెలిపారు. ఆదివారం నుంచి ఈ రబి 2025-26 సంబందించి శనగ విత్తన నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తునట్ట తెలిపారు. మండలానికి ప్రాథమికంగా 2600 క్వింటాళ్ల శనగ విత్తనాలు మంజూరు అయ్యాయాని, 25% సబ్సిడీతో విత్తనాలు అందిస్తునా మని తెలిపారు విత్తనాలు కావలసిన రైతులు మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రం ను సంప్రదించి మీ పట్టాదారు పాసుబుక్,ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ తీసుకెళ్లి బయోమెట్రిక్ ద్వారా శనగ విత్తనాలు పొందగలరని తెలియచేసారు. జె.జి 11 రకం క్వింటాల్ పూర్తి ధర 7800 ప్రభుత్వ రాయితీ 1950/-( 25 % సబ్సిడీ ) పోను రైతు వాటా 5850 చెల్లించాలని తెలిపారు. తప్పనిసరిగా రైతు మాత్రమే హాజరు కావాలని.రైతులు ఖచ్చితంగా యూపీఐ ద్వారానే డబ్బులు చెల్లించాలని ఆమె తెలిపారు. ప్రతి రైతుకు ఎకరాకు 40 కేజీ లు, 2 ఎకరాలకు 80 కేజీలు, 2 ఎకరాల పైన 100 కేజీలు సెనగలు అందిస్తామన్నారు.

# పోలీసు అమర వీరుల దినోత్సవంలో భాగంగా డిగ్రీ కళాశాలలో వక్తృత్వ పోటీలు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం పోలీసు అమర వీరుల సంస్మరణ దినాలలో భాగంగా పోరుమామిళ్ళ ఎస్సై కొండారెడ్డి సలహా మేరకు కళాశాల పీఆర్వో మరియు కామర్స్ అధ్యాపకులైన యంబడి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో "మహిళలు మరియు పిల్లలను లైంగిక వేధింపుల నుండి రక్షించడంలో విద్యార్థుల పాత్ర" అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యూల్ డేవిడ్ రాజ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా పోరుమామిళ్ల ఏయస్సై యస్ యన్ మూర్తి హాజరైనారు. విరీవురు మాట్లాడుతూ విద్యార్థులు మహిళల పట్ల గౌరవ భావంతో మెలగాలని, వారి హక్కులను తెలుసుకోవాలని మహిళలను,పిల్లలను లైంగికంగా వేధించడం నేరమని, అలాంటి నేరాలు చేసిన వారు కఠిన కారాగార శిక్షలకు గురి అవుతారని తెలిపారు. అలాగే మహిళలకు సంబంధించిన పోక్సో, నిర్భయ, దిశ వంటి చట్టాల గురించి తెలుసుకొని గ్రామాలలో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ వక్తృత్వ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ వెంకటరావు, డాక్టర్ సబిత, శ్రీమతి పర్వీన్ వ్యవహరించగా పోటీలలో పదిమంది విద్యార్థులు పాల్గొన్నారు వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో రోషిణి, యన్ నవిత, యస్ శిరీష ఎంపికైనారు. విజేతలను బహుమతులతో ప్రిన్సిపాల్, ముఖ్య అతిథి మరియు అధ్యాపకులు, విద్యార్థులు కరతాళ ధ్వనులతో అభినందించారు.

# ముఖ్యమంత్రిని కలిసిన కొండ సూర్యనారాయణ రెడ్డి




**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కొండా సిద్ధారెడ్డి కుమారుడు సూర్యనారాయణ రెడ్డి దుబాయ్‌లో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి బద్వేల్‌ను కడప జిల్లాలోని ఉంచాలని అదేవిధంగా బద్వేల్ తెదేపా పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుటుంబానికి ఇవ్వాలని బద్వేల్ తాలూకాలో తెదేపాపార్టీని దివంగత నేతమాజీ మంత్రి వీరారెడ్డి కుటుంబానికి ప్రతి గ్రామాన కార్యకర్తలు ఉన్నారని వారికే పార్టీ పగ్గాలు ఇవ్వాలని 30 ఏళ్ల చరిత్ర కలిగి జిల్లా రాజకీయాలు సాధించిన మంత్రి వీరారెడ్డి కుటుంబానికి ఇచ్చి ఇన్చార్జిగా రితీష్ కుమార్ రెడ్డి నే కొనసాగించాలని చంద్రబాబుతో తెలిపారని ఆయన అన్నారు అదేవిధంగా బద్వేల్ తాలూకాలో కొన్ని కంపెనీలు వస్తే నిరుద్యోగ యువత తగ్గుముఖపడుతుందని కంపెనీలు ఏర్పాటు చేయాలని ఆయనకు తెలియజేసినట్లు వారు తెలిపారు.

## రోటరీపురం ఆరో వార్డులో కోటి సంతకాల సేకరణ

### బలిజ సంఘం అధ్యక్షుడు ప్రసాద్



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని రోటరీ పురం ఆరో వార్డులో శుక్రవారం బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు ప్రసాద్, కౌన్సిలర్ షాహిదా, వైకాపా నాయకులు బాబయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వార్డు ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ వైసిపి హయాంలో ప్రజా ప్రయోజనార్థం తీసుకువచ్చిన 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందించాలని ఆశయంతో ప్రారంభించడమే కాకుండా 5 కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వచ్చారని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఓ రసూల్, వీరారెడ్డి తోటం శెట్టి హరి, పట్టణ వైసీపీ ముస్లిం నాయకులు షబ్బీర్ వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వేముల మండలంలో వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం

### చాగలేరు లో కోటి సంతకాలు చేపట్టిన వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, మాజీ పీసీబీ సభ్యులు మరక శివకృష్ణ రెడ్డి

**వేముల మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమంను శనివారం సాయంకాలం వేముల మండలంలోని స్థానిక చాగలేరు గ్రామపంచాయతీ పరిధిలో వైఎస్ ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమంను చేపట్టారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాలలో భాగంగా వారు చాగలేరు గ్రామంలో సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగంగా చాగలేరు గ్రామంలో కోటి సంతకాల కార్యక్రమంను చేపట్టామని అన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. బడుగు, బలహీనవర్గాల ప్రజల ఉన్నతి కోసం మన వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలను నిర్మాణానికి పూనుకుందన్నారు. వీటిలో 7 పూర్తి అయ్యాయని, రాష్ట్రంలో అభివృద్ధే జరగలేదంటూ కూటమి నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ కింద అందించే సేవలు బంద్ అయ్యాయని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ



జరగకుండా ఆపేందుకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని తమ అధినేత వైఎస్ జగన్మోహన రెడ్డి చేపట్టారన్నారు. అందులో భాగం గా సంతకాల సేకరణ చేపట్టాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ చందా మల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ చంద్ర శేఖర్ రెడ్డి, వర్ర రవీంద్ర రెడ్డి,యువజన విభాగం కార్యనిర్వాహక సభ్యులు చల్లా సునీల్ కుమార్, బీసీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, సుభాష్ రెడ్డి, చెల్లుబోయిన రెడ్డయ్య, సుబ్బారెడ్డి, జైయచంద్ర రెడ్డి, ఇల్లూరు శ్రీనివాసులురెడ్డి, ఆచారి కిరణ్ ,సర్పంచ్ అర్జున్, ఎంపీటీసీ భర్త వెంకటస్వామి, దివ్యాంగుల నియోజక వర్గం అధ్యక్షులు భాస్కర్,రవిశంకర్,అంజన్ కుమార్, లోకేష్, సునీల్ మరియు తదితరులు.

# సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు

### కుప్పాల శేషసాయి మోక్షిత్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** కుప్పాల శేష సాయి మోక్షిత్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని అందుల ఆశ్రమం మరియు కోతి సమాధి వద్ద గల అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పులివెందుల పురాతన శిరిడి సాయి ఆలయ ధర్మ కర్తలైనటువంటి కుప్పాల వంశస్థుల వారసుడు కుప్పల శేష సాయి మోక్షిత్ జన్మదిన వేడుకల కార్యక్రమాలను తల్లిదండ్రులు సాయికుమార్ మరియు స్వాతి మరియు ఇతర కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం బంధువులు మరియు సన్నిహితుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కుప్పాల శేష సాయి మోక్షిత్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని దీర్ఘాయుష్షుతో కుటుంబ సభ్యుల ఆకాంక్షలు నెరవేరే విధంగా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# పారిశుధ్య పనులు వేగవంతం చేయాలి

### డిఎల్‌పిఓ నూర్జహాన్



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** కురిసిన వర్షాలకు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని డివిజనల్ పంచాయతి అధికారి నూర్జహాన్ గ్రామపంచాయతి అధికారులకు సూచించారు శనివారం మండల పరిషత్ సభ భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు వర్షాల వల్ల గ్రామాల్లో ప్రజలు పారిశుధ్యంతో ఇబ్బందులు పడకుండా అందుకు తగిన పనులు చేపట్టాలని డి ఎల్ పి ఓ తెలిపారు దోమలు వ్యాప్తి చెందకుండా వేస్ట్ ఆయిల్ బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు అలాగే ఇంటి పన్నుల వసూళ్లుగ్రామ పంచాయతిల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చర్చించారు ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీ ఖాన్ మండలంలోని గ్రామపంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు

# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్సీ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, బద్వేలు నియోజకవర్గ యువ నాయకుడు మరియు రాష్ట్ర విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి లు కలిసి పోరుమామిళ్ల మండలం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాలను శనివారం సందర్శించారు. ఈ సందర్శనకు ప్రధాన కారణం నాలుగు రోజుల క్రితం కాకినాడ జిల్లా తునిలో గురుకుల పాఠశాలలో చదువుతున్న ఒక బాలికపై జరిగిన అత్యాచార యత్నం ఘటనకు సంబంధించి సాంకేతిక, భద్రతా పరిస్థితులను పరిశీలించడం. వారు పాఠశాల సిబ్బందితో సమావేశమై, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైనా అనుమానాస్పద వ్యక్తుల గురించి తెలిస్తే ఉన్నతాధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే, విద్యార్థులను బయటికి పంపే సమయంలో అన్ని రకాలుగా భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అనంతరం విద్యాలయంలోని వంటశాల, భోజనం, బియ్యం తదితర వస్తువులు పరిశీలించారు. విద్యార్థుల భద్రత అత్యంత ముఖ్యమని, పాఠశాల సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలి. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే వెంటనే అధికారులకు తెలియజేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వరి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సీఎం భాష, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా మేధావులు విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గాజులపల్లె రవిచంద్ర రెడ్డి, రంగసముద్రం ఉప సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, పార్టీ నాయకులు రుద్రవరం రాము, నారాయణరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే మూడు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### గంధం మోహన్ బాబు



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండలంలో రాబోయే మూడు రోజులు మెంథా తుఫాను వలన బారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున చింతకొమ్మ దిన్నె మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా వాటిని సత్వర పరిష్కారం చేసేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు నాగిరెడ్డి పల్లె సహకార బ్యాంక్ చైర్మన్ గంధం మోహన్ బాబు తెలియజేశారు.

## అక్రమంగా మద్యం అమ్ముతున్న ఒకరు అరెస్ట్

### అతని వద్ద నుంచి 13మద్యం బాటిల్లు స్వాధీనం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** అక్రమంగా మద్యం అమ్ముతున్న ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 13 బాటిల్లు స్వాధీనం చేసుకున్నట్టు ట్రైని ఎస్ ఐ జగదీశ్వరరెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని సి. బయనపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద 13 బాటిల్ స్వాధీనం చేసుకున్నట్లు జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. ఇతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పోరుమామిళ్ల మండల పరిధిలోని ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పాత ఇళ్ళు, మట్టి మిద్దెలు కూలడానికి/పడిపోవడానికి అలాగే ఏమైనా జరగడానికి అవకాశం ఉన్నందున అలాంటి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు దయచేసి అక్కడ ఖాళీ చేసి మీకు దగ్గరలోని సురక్షితమైన ప్రదేశంలో/ఇళ్లలో ఉండాలని పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే ఇళ్ల దగ్గర కానీ, పొలాల దగ్గర కానీ తడి చేతులతో లేక తడి బట్టలతో కరెంటు ఆన్, ఆఫ్ చేయడం ప్రమాదకరం. అలాగే ఎక్కడైనా వంకలు, వాగులు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని అలాగే పోలీసుల సహాయార్థం కొరకు ఈ నెంబర్ (9121100631) కు ఫోన్ చేయాలన్నారు.

## పోగొట్టుకున్న బ్యాగును బాధితులకు అందించిన పోలీసులు

**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కడప నగరంలో ఆటోలో వెళుతూ రూ. 8 లక్షల విలువైన బంగారు, వెండి నగలున్న బ్యాగ్‌ను అందులోనే మరచిపోయి పోగొట్టుకున్న వృద్ధ దంపతులకు వెతికి గంటలోనే చిన్నచౌకు పోలీసులు అప్పగించారు. వివరాల్లోకెళితే శనివారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కడప నగరం, శ్రీనగర్ కాలనీలో నివాసం ఉన్న దాసరి సంటెన్న(65), దాసరి గంగులమ్మ(60 ) దంపతులు వారి మనుమడితో కలిసి నంద్యాల నందు ఉన్న తమ కుమారుడు డాక్టర్ రమేష్ ఇంటికి వెళ్లడానికి ఇంటి వద్ద నుంచి ఆటోలో ఆర్టీసీ బస్టాండుకు బయలుదేరారు. ఆర్టీసీ బస్టాండ్‌లోకి వచ్చేసరికి అప్పటికే స్టాండ్‌లో నంద్యాల వైపు వెళ్లే బస్సు సిద్ధంగా ఉండడంతో ఆ తొందరలో బ్యాగును ఆటో వెనుక భాగంలో వదిలి ఆటో దిగిపోయి బస్సు ఎక్కిన కొంతసేపటికి తమ బ్యాగును ఆటోలో మరిచిపోయిన విషయం గుర్తించిన వృద్ధ దంపతులు వెంటనే ఆర్టీసీ బస్టాండ్ అవుట్ పోస్టులో విధులలో ఉన్న కానిస్టేబుల్ రవిప్రకాష్ రెడ్డిని ఆశ్రయించారు. కానిస్టేబుల్ రవిప్రకాష్ రెడ్డి వెంటనే ఈ విషయాన్ని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ సీఐ ఓబులేసు దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందిని అప్రమత్తం చేశారు. వెంటనే రంగంలోకి దిగిన కానిస్టేబుల్ రవిప్రకాష్ రెడ్డి, బ్లూకోల్ట్ సిబ్బంది చాకచక్యంగా ఆర్టీసీ బస్టాండ్, పరిసర ప్రాంతాలలో ఉన్న సీసీ ఫుటేజ్ లను పరిశీలించి, ఆటోను పాతబైపాస్ రోడ్డులో గుర్తించి, ఆటో వెనుక భాగంలో బంగారంతో ఉన్న బ్యాగును గుర్తించి, మొత్తం 8 తులాలు బంగారు ఆభరణాలను మరియు 15 తులాల వెండి ఆభరణాలను పోలీస్ స్టేషన్ కు తీసుకుని రాగా వాటిని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ సీఐ దాసరి సంటెన్న, దాసరి గంగులమ్మ దంపతులకు అప్పగించారు. బ్యాగును జాగ్రత్తగా భద్రపరిచిన సదరు ఆటోడ్రైవరు పక్కీరుపల్లెకు చెందిన కామిని ఓబన్న, తక్షణమే స్పందించిన పోలీసు సిబ్బంది కానిస్టేబుల్ రవిప్రకాష్ రెడ్డిని, బ్లూకోల్ట్ సిబ్బంది కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, హోమ్ గార్డ్ గురివిరెడ్డి లను చిన్నచౌక్ ఇన్స్పెక్టర్ ఓబులేసు ప్రశంసించి అభినందించారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

### ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి







**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలంలోని టేకురుపేట, రాజసాహెబ్ పేట, తిరువెంగళపురం, చిన్నయరసాల, టేకూరు మరియు సమీప గ్రామాలలో రైతుల పంటలు వర్షం కారణంగా భారీ నష్టం వాటిల్లిందని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి లు పేర్కొన్నారు. గత వారం రోజులుగా నిరంతరంగా కురుస్తున్న వర్షం కారణంగా, రైతులు ఎండబెట్టిన ధాన్యం పూర్తిగా చెడిపోయింది. మొక్కజొన్న కంకులు కూడా మొలకలు వచ్చి పంటకు భారీ నష్టం కలిగించాయి. రైతులు కష్టపడి పెంచిన పంటను చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే పంటను కొనుగోలు చేసి, రైతులను నష్టానికి లోనుకాకుండా చేయాలి అన్నారు. గతంలో ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్వయంగా పొలాలను పరిశీలించి, రైతులకు తక్షణ సహాయం అందించారన్నారు. రైతు భరోసా సెంటర్లు, గ్రామ సచివాలయాల ఆర్బికే సెంటర్లు, ఇన్పుట్ సబ్సిడీలు, ఎరువులు, విత్తనాలు సరసమైన ధరలకు అందించడం, ఫ్రీ ఇన్సూరెన్స్, నష్టపోయిన రైతులకు భీమా వంటి సౌకర్యాలు రైతుల సంక్షోభ సమయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వ్యవసాయం రంగానికి ప్రాధాన్యత ఇచ్చి “వ్యవసాయం దండగ” విధానాన్ని ప్రవేశపెట్టారు. రైతులకు ప్రోత్సాహం కల్పించడం, పండగల వాతావరణంలో జీవించడానికి అవకాశాలు ఇవ్వడం స్ఫూర్తిదాయకం. అయితే, రైతులు ధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి గోడౌన్లు, యంత్రాలు ఇంకా అందడం లేదు. వర్షం కారణంగా నష్టపోయిన రైతులకు తక్షణ నష్టపరిహారం ఇవ్వాలి. ఎండబెట్టిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి. పత్తి, మిరప, ఉల్లి, మొక్కజొన్న పంటల రైతులను ప్రత్యేకంగా ఆదుకోవాలి. వ్యవసాయ శాఖ అధికారులు, కలసపాడు మండలం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి. పంటను నిల్వ చేసేందుకు తగిన గోడౌన్లు, డ్రైవింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ తెలిపారు. అనంతరం సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా సంప్రదించారు. అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేపడతారని తెలిపారు. రైతుల సంక్షోభం తీవ్రమైనది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత తరపున, రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాలని అలాగే ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఎమ్మెల్సీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సీఎం భాష, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, రాళ్లపల్లి నరసింహులు, జిల్లా మేధావులు విభాగం ఎగ్జిక్యూటివ్ నెంబర్ గాజులపల్లె రవిచంద్ర రెడ్డి, ఉపసర్పంచ్ ప్రసాద్, నాయకులు కల్లూరి రామిరెడ్డి, పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, రుద్రవరం రాము, షేక్ మస్తాన్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిశీలకుల నియామకముతో పార్టీకి మరింత బలం

### క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎం.పి. అవినాష్ రెడ్డి

మైదుకూరు మేజర్ న్యూస్ : పరిశీల కుల నియామకంతో పార్టీకి మరింత బలం చేకూరుతుందని మాజీ ఎమ్మెల్యే క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరు పట్టణంలోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో శనివారం నాయకులకు కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. వైసీపీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజవర్గ పరిధిలోని గ్రామ (పంచాయతీ)వార్డ్ (పట్టణ ) మరియు అనుబంధ విభాగాల కమిటీలను నియమించే క్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి సూచనల మేరకు మూడంచెల స్థాయిలో పరిశీలకుల నియామకం చేపట్టనున్న శుభసందర్భంగా మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డి వైస్సార్సీపీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ కమిటీలు మరియు అనుబంధ విభాగాల కమిటీల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా రఘురామి రెడ్డి మాట్లాడుతూ పరిశీలకుల వలన పార్టీ బలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటి వరకు వైస్సార్ పార్టీ కార్యకర్తలకు చేసింది ఒక రకం ఇప్పుడు రాబోయ్యే వైస్సార్సీపీ ఒకరకం అన్నారు. పార్టీ కోసం ఎవరున్నారో వారినే పయిశీలకులుగా నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ కడప జిల్లా అధ్యక్షులు ఎంపీ వైస్ అవినాష్ రెడ్డి,, గురుమోహన్, వజ్ర భాస్కర్ రెడ్డి, చాపాడు ఎంపీపీ లక్ష్మయ్య, దువ్వూరు ఎంపీపీ జయ చంద్రారెడ్డి, మైదుకూరు పట్టణ అధ్యక్షులు కేసి లింగన్న,, మూల భరత్ రెడ్డి, షరీఫ్, కిరణ్మయి, మాబున్నిసా, ఊటుకూరు రఘురాం రెడ్డి,అట్లూరు సుబ్బారెడ్డి వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,



## రాబోవు వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### – తహసీల్దార్ సంజీవరెడ్డి – ఎస్.ఐ వినోద్ కుమార్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తుఫాను కారణంగా అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎస్ ఐ వినోద్ కుమార్‌లు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మాట్లాడుతూ దువ్వూరు మండల పరిధిలోని నెలటూరు, పెద్ద జొన్నవరం, కానగూడూరు ప్రజలకు రెవిన్యూ, పోలీసు వారి విజ్ఞప్తి చేయడం ఏమనగా గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా, వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో రాబోవు మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఈ గ్రామాల్లోకి వర్షపునీరు వచ్చే ప్రమాదం ఉన్నందున గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలని వారు తెలిపారు. అలాగే మండలంలో అన్ని గ్రామాల ప్రజలకు పాతఇళ్ళు, మట్టి మిద్దెలు తడిసి కూలడానికి/పడిపోవడానికి అవకాశమున్నందున అందువల్ల ఏమైనా ప్రమాదం జరగడానికి అవకాశం ఉన్నందున అలాంటి ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు దయచేసి అక్కడ నుండి ఖాళీ చేసి మీకు దగ్గరలోని సురక్షితమైన ప్రదేశంలో/ఇళ్లలో ఉండాలని విజ్ఞప్తి చేశారు అలాగే ఇళ్ల దగ్గర కానీ, పొలాల దగ్గర కానీ తడి చేతులతో లేక తడి బట్టలతో కరెంటు ఆన్ చేయడం ప్రమాదకరం. అలాగే ఎక్కడైనా వంకలు వాగులు దాటేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షం పడే సమయంలో ఎవరు అనవసర ప్రయాణాలు చేయవద్దు. ముఖ్యంగా చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఏమైనా పోలీసు సహాయార్థం కోసం ఈ నెంబర్‌కు 9121100622 ఫోన్ చేయాలని ఎస్సై వినోద్ కుమార్ కోరారు.